VELTHURU TELUGU DAILY
# వెలుతురు
## తెలుగు దిన పత్రిక
హైదరాబాద్
గురువారం 07.05.2026
సంపుటి: 07 సంచిక: 334
పేజీలు: 12 వెల: రూ. 5/
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH
Velthuru Newspaper



## రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ మోసం

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వరంగల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సంగ్రామ సదస్సు నిర్వహణ
- సదస్సులో పాల్గొని కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ కేటీఆర్
- రైతు డిక్లరేషన్ పేరుతో నయవంచనకు పాల్పడిందని ఆరోపణ

2



## మీకు మెజార్టీ లేదు కదా.. మ్యాజిక్ ఫిగర్‌తో రండి

- టీవీకే చీఫ్ విజయ్ కి సూచించిన గవర్నర్
- కాంగ్రెస్ మద్దతుతో ముందుకు వచ్చిన టీవీకే
- 118 ఎమ్మెల్యేలు సమకూర్చు కోవాలని సూచన
- ఇంకా ఆరుగురు సభ్యుల మద్దతు అవసరం
- - ఐయూఎంఎల్, వామపక్షాల మద్దతుకు నో
- డీఎంకే కూటమిలోనే ఉంటామని స్పష్టం
- వీసీకే నిర్ణయం ఇంకా పెండింగ్‌లోనే
- రాజకీయ సమీకరణాలపై ఉత్కంఠ

2



## పేదల ముంగిటకే 'ప్రజాపాలన'

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- మే నెలాఖరుకు రెండో విడత మంజూరు
- 35 రోజుల్లోనే సాదా బైనామా సమస్యల పరిష్కారం
- రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో కొండంత అండ
- గువ్వలగూడెం ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



# మెట్రో విస్తరణకు అనుమతివ్వండి

- కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- కేంద్ర మంత్రి ఖట్టర్‌తో కీలక సమావేశం
- హైదరాబాద్ మెట్రో రెండో దశకు వేగం
- డీపీఆర్ ఆమోదం తక్షణం కావాలని విజ్ఞప్తి
- కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సీఎం భేటీ
- నగర ట్రాఫిక్ సమస్యలపై ప్రధాన చర్చ

న్యూఢిల్లీ వెలుతురు మే 06:

హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు తక్షణ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నగర రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రెండో దశకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను వెంటనే ఆమోదించాలని సీఎం కేంద్ర మంత్రికి సూచించారు. అనుమతుల ఆలస్యం లేకుండా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

**కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో కీలక భేటీ**

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ..మిగతా 10లో



## నా కాన్వాయ్ కోసం ప్రజలను ఆపుతారా?

- డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి కీలకమైన ఆదేశాలు
- ప్రజలకు ఇబ్బందులు కలిగితే కఠిన చర్యలు
- ట్రాఫిక్ నియంత్రణలో మార్పులు అవసరం
- ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తత పెంచాలి
- సింగిల్ లైన్ విధానంపై దృష్టి పెట్టాలని సూచన

హైదరాబాద్ వెలుతురు మే 06:

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణాల సమయంలో సాధారణ ప్రజలకు కలిగే ఇబ్బందులపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ముఖ్యంగా విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో ఇటీవల చోటుచేసుకున్న ట్రాఫిక్ అంతరాయం నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పర్యటనల కారణంగా ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపేయడం, వాహనాలను పూర్తిగా ఆపేయడం వంటి చర్యలు అనవసరమని స్పష్టం చేశారు. ఈ తరహా చర్యలు ప్రజల్లో అసహనం పెంచుతున్నాయని, ప్రభుత్వ ప్రతిష్ఠకు కూడా భంగం కలిగిస్తున్నాయని ..మిగతా 10లో



## కేటీఆర్ మీరిచ్చిన హామీల మాటేంటి?

- దళితుడికి సీఎం పోస్ట్ ఇచ్చారా?
- మూడెకరాల భూమి పంపిణీ చేశారా?
- కేసీఆర్ ఫ్యామిలీ చేసిన స్కామ్‌ల మాటేంటి?
- రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీకుందా?
- మీ కుటుంబం పాస్‌పోర్ట్ కుంభకోణాలు చేయలేదా?

10

# తెలంగాణపై ఎందుకింత వివక్ష ?

- బీజేపీపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్
- తెలంగాణకు నిధుల విషయంలో వివక్ష ఎందుకని ప్రశ్న
- రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం
- రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- కాళేశ్వరం, విద్యుత్ కుంభకోణాలపై దర్యాప్తు డిమాండ్
- సీబీఐ విచారణపై కేంద్రాన్ని ప్రశ్నించిన మంత్రి



హుస్నాబాద్ వెలుతురు మే 06:

హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణకు రానున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అధికారికంగా స్వాగతం చెబుతామని పేర్కొంటూనే, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై చూపుతున్న వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తారు. ..మిగతా 2లో



## వెయ్యి కార్లు, 250 బస్సుల్లో జన సమీకరణ

- మోదీ సభకు కరీంనగర్ నుండి అత్యధిక సంఖ్యలో జనాన్ని తరలించడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టి
- గత నాలుగు రోజులుగా కరీంనగర్ లో మకాం
- పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో మంతనాలు
- మండలాలు, గ్రామాల వారీగా జనాన్ని రప్పించేలా ఏర్పాట్లు
- నేటి నుండి సికింద్రాబాద్ లో మకాం వేయనున్న కేంద్ర మంత్రి
- సిటీ నుండి బారీగా జనాన్ని తరలించే అంశంపై ప్రత్యేక దృష్టి
- నేడు ఉదయం 11 గంటలకు ముషీరాబాద్ అసెంబ్లీ నేతలతో భేటీ

కరీంనగర్ వెలుతురు మే 06:

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 10న సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చుట్టు పక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ ..మిగతా 10లో

## ప్రైవేటు స్కూళ్ల దోపిడీని సహించొద్దు

- నాణ్యమైన విద్య అందరికీ హక్కుగా మారాలి
- ఫీజుల నియంత్రణపై తక్షణ చర్యలు తీసుకోవాలి
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో పెరుగుతున్న వ్యాపార ధోరణి
- రాజకీయ నాయకుల విద్యాసంస్థలపై ప్రశ్నలు లేవనెత్తిన కవిత



2

## భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్



2

- సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలు
- 2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల బోర్డు
- 39 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు అంచనా






# భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్

అమరావతి వెలుతురు మే 06:

ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడుల దిశగా కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన 17వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 39 వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సమావేశంలో సీఎం అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందిస్తూ, నిర్దేశిత గడువుకంటే ముందే అనుమతులు పూర్తిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రాంతంగా నిలబెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా విశాఖపట్నంలో సుమారు రూ. లక్ష కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం లభించింది. శ్రీసత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సౌర విద్యుత్ ప్రాజెక్టు, కడప జిల్లాలో రూ.12 వేల కోట్లతో పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే తిరుపతిలో రూ.2,500 కోట్లతో ద్విచక్ర వాహన తయారీ యూనిట్ స్థాపనకు అనుమతి లభించింది.ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలాన్నివ్వడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. పరిశ్రమలు, శక్తి రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షించడంతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రైవేటు స్కూళ్ల దోపిడీని సహించొద్దు

హైదరాబాద్ వెలుతురు మే 06:

విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమవుతాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. 'నాణ్యమైన విద్య ఫీజుల నియంత్రణ' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో విద్యా రంగం దిశ, ప్రైవేట్ విద్యాసంస్థల వ్యవహారం, ప్రభుత్వాల బాధ్యతలపై విస్తృతంగా మాట్లాడారు. సమాజంలో అసమానతలు తొలగాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని కవిత పేర్కొన్నారు. విద్య హక్కుగా మారాలంటే ప్రభుత్వాలు దానిని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి ప్రాథమిక అవసరాలు ప్రభుత్వాలే అందించాల్సినవని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయాల్లో వెనుకడుగు వేస్తే సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయని హెచ్చరించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో నడుస్తున్నాయని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయని విమర్శించారు. ఫీజులు ఎంత పెరిగినా ప్రజలు నిశ్శబ్దంగా భరిస్తున్న పరిస్థితి సరికాదన్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

విద్యాసంస్థల యాజమాన్యంలో రాజకీయ నాయకుల పాత్రపై కూడా కవిత ప్రశ్నలు లేవనెత్తారు. రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటం సరైన పద్ధతేనా అనే అంశంపై సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి వ్యవస్థలో పారదర్శకత తగ్గిపోతుందని, విద్యా రంగం లక్ష్యాలు దెబ్బతింటాయని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఏర్పడిన తరువాత ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్‌ను ఏర్పాటు చేసిందని ఆమె గుర్తుచేశారు. ఆ కమిషన్ సమగ్ర అధ్యయనం చేసి నివేదిక కూడా సమర్పించిందని తెలిపారు. అయితే ఆ నివేదిక అమలులో మాత్రం ప్రభుత్వం ముందడుగు వేయలేదని విమర్శించారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.రాష్ట్రంలో గురుకులాలు ఏర్పాటు చేశామని చెప్పడం సరిపోదని కవిత పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టకుండా కేవలం ప్రభుత్వ పాఠశాలలపై మాత్రమే దృష్టి పెట్టడం సమగ్ర పరిష్కారం కాదన్నారు. రాష్ట్రంలో సుమారు 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే, అందులో 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేట్ స్కూళ్లలోనే చదువుతున్నారని వివరించారు. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని విధానాలు రూపొందించాలని సూచించారు.కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే జీవో జారీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని అరికట్టకపోతే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు.ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పిస్తూ, ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ప్రారంభోత్సవాలకు హాజరవడం ద్వారా ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇది ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి ప్రోత్సాహం ఇచ్చినట్లుగా భావించాలా అని నిలదీశారు. ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ విద్యాసంస్థల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.మొత్తంగా విద్యా రంగంలో సమగ్ర మార్పులు అవసరమని కవిత స్పష్టం చేశారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా, ఫీజుల నియంత్రణ కఠినంగా అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ స్థాపనకు విద్యే ప్రధాన మార్గమని మరోసారి పునరుద్ఘాటించారు.




# రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ మోసం

వరంగల్ వెలుతురు మే 06:

వరంగల్ వేదికగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన రైతు సంగ్రామ సదస్సు రాజకీయ వేడిని మరింత పెంచింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రైతు సమస్యలు, హామీల అమలు, సంక్షేమ పథకాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సదస్సులో మాట్లాడిన కేటీఆర్, రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు 34 హామీలు ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిలో ఒక్కటీ అమలు చేయలేదని ఆయన విమర్శించారు. రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరించిందని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ గత ఆరు దశాబ్దాల పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోలేదని కేటీఆర్ ఆరోపించారు. రైతుల రక్తం తాగిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయిందని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చే హామీలు కేవలం ఓట్ల కోసం మాత్రమేనని, వాటి అమలు విషయంలో మాత్రం కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. రైతు డిక్లరేషన్ పేరుతో విడుదల చేసిన పత్రాన్ని "బోగస్ డాక్యుమెంట్"గా ఆయన అభివర్ణించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే వాటిని ఉపయోగించారని ఆరోపించారు. రైతుల జీవితాలతో రాజకీయాలు చేయడం సరైంది కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇటీవల నిర్వహించిన రైతు మేళాపైనా ఆయన విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ రైతు సంగ్రామ సభ నిర్వహిస్తే, కాంగ్రెస్ ప్రతిస్పందనగా రైతు మేళా పెట్టిందని, అయితే అది నిజానికి "దగా మేళా"గా మారిందని వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను పరిష్కరించడం కాకుండా, కేవలం ప్రచార కార్యక్రమాలకే పరిమితమయ్యిందని ఆయన విమర్శించారు.రైతు బంధు పథకం విషయంలో కూడా కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన రైతు బంధు పథకాన్ని బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. కొన్ని చోట్ల ఆ పథకాన్ని నిలిపివేసే లేదా పేర్లు మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రైతులకు రావాల్సిన నిధులు ఇతర రాజకీయ అవసరాలకు మళ్లిస్తున్నారని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవస్థపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ఆయన "రెన్యువల్ సీఎం"గా అభివర్ణించారు. ప్రతి నెలా రాజకీయ ఒత్తిళ్ల మధ్య తన పదవిని కొనసాగించుకుంటున్నారని, ప్రజల సమస్యలపై కాకుండా రాజకీయ సమీకరణాలపై ఎక్కువ దృష్టి పెట్టారని ఆయన ఆరోపించారు."ఎ. రేవంత్ రెడ్డి అంటే ఎగవేతల రేవంత్ రెడ్డి" అని వ్యాఖ్యానించిన కేటీఆర్, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. రుణమాఫీ సహా అనేక సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. సదస్సులో ఆయన ఒక కీలక సవాల్ కూడా విసిరారు. రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్లి పూర్తి రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. ఈ ఛాలెంజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లేదా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల పరిస్థితి వాస్తవానికి భిన్నంగా ఉందని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ గణాంకాలు ఒకలా చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. పంటలకు సరైన ధరలు లేకపోవడం, ఇన్‌పుట్ సబ్సిడీలు ఆలస్యం కావడం, రుణభారం పెరగడం వంటి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తీసుకువచ్చిన రైతు సంక్షేమ పథకాలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వాటిని బలహీనపరచడం సరైన విధానం కాదని ఆయన వ్యాఖ్యానించారు. సదస్సు మొత్తం కేటీఆర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ దాడిగా మారింది. రైతుల సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ ప్రచారాలపై దృష్టి పెట్టడం సరికాదని ఆయన హెచ్చరించారు. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వరంగల్ సదస్సు ముగిసిన అనంతరం బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించగా, రాజకీయ వర్గాల్లో ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీసాయి. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మీకు మెజార్టీ లేదు కదా.. మ్యాజిక్ ఫిగర్‌తో రండి

చెన్నై వెలుతురు మే 06:



తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఏర్పడిన హంగ్ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో టీవీకే అధినేత విజయ్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ముందుకు వచ్చిన విజయ్ తనకు అవసరమైన సంఖ్యాబలం ఉందని వివరించినప్పటికీ, గవర్నర్ మాత్రం ఆ విషయంపై సంతృప్తి వ్యక్తం చేయలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ మొత్తం స్థానాల సంఖ్య 234 కాగా, టీవీకే 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే కనీసం 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్‌కు ఉన్న ఐదు సీట్ల మద్దతు, విజయ్ గెలిచిన రెండు స్థానాల్లో ఒకదాన్ని మినహాయించి లెక్కించగా, మొత్తం బలం 112కు చేరింది. అయినప్పటికీ ఇంకా ఆరుగురు ఎమ్మెల్యేల మద్దతు లేకపోవడంతో టీవీకే పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ విజయ్‌తో జరిగిన సమావేశంలో స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలుస్తోంది. పూర్తి సంఖ్యాబలం సమకూర్చుకుని వచ్చిన తరువాతే ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇవ్వగలమని ఆయన సూచించినట్లు సమాచారం. ప్రస్తుతం చూపించిన మద్దతు సరిపోదని భావించిన గవర్నర్, అధికారికంగా ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం ఇవ్వకుండా వేచి చూడాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. మరోవైపు ఇతర పార్టీల వైఖరి టీవీకేకు ప్రతికూలంగా మారుతోంది. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్), వామపక్ష పార్టీలు టీవీకేకు మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశాయి. తాము ద్రవిడ మున్నేట్ర కజగం కూటమిలోనే కొనసాగుతామని పేర్కొనడం విజయ్ ప్రయత్నాలకు దెబ్బతీసింది. వామపక్ష పార్టీలలో సీపీఐ, సీపీఎం కలిసి నాలుగు సీట్లు, ఐయూఎంఎల్‌కు రెండు సీట్లు ఉన్నాయి. వీటితో పాటు వీసీకేకు కూడా రెండు సీట్లు ఉన్నాయి. అయితే వీసీకే మాత్రం టీవీకేకు మద్దతు ఇవ్వాలా లేదా అన్న దానిపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఈ పార్టీ నిర్ణయం కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం తమిళనాడులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. టీవీకే బృందంలోకి మరిన్ని ఎమ్మెల్యేలు వస్తారా, లేక ఇతర కూటములు బలపడతాయా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. విజయ్ తన వైపు మద్దతును పెంచుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ లేకపోవడం టీవీకేకు పెద్ద సవాలుగా మారింది. మరోవైపు డీఎంకే కూటమి తమ బలం నిలుపుకునే ప్రయత్నాల్లో నిమగ్నమైంది. మొత్తంగా తమిళనాడులో హంగ్ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు ఇంకా కొన్ని రోజులు పట్టే అవకాశముండగా, రాజకీయ పరిణామాలు ఎలా మలుపుతిప్పుతాయన్నదానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. విజయ్ తదుపరి అడుగులు ఏమిటన్నది రాజకీయంగా కీలకంగా మారింది.

# తెలంగాణపై ఎందుకింత వివక్ష?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, రాష్ట్ర మంత్రిగా మాట్లాడుతున్నానని పేర్కొన్న పొన్నం ప్రభాకర్, గత 12 సంవత్సరాలుగా తెలంగాణకు కేంద్రం ఏమి చేసిందని ప్రశ్నించారు. ముఖ్యంగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో కేంద్రాన్ని సరైన రీతిలో అడిగారా అని బీఆర్ఎస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు. ఫెడరల్ వ్యవస్థలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలు దూరం అయ్యేలా రాజకీయంగా వ్యవహరించారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం సాధిస్తూ, ప్రధాన మంత్రి నుంచి ప్రతి కేంద్ర మంత్రివరకు రాష్ట్ర అవసరాలపై వినతులు అందజేస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ తెలంగాణకు నిధుల విషయంలో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇస్తే అభ్యంతరం లేదని, కానీ తెలంగాణకు కూడా సమానంగా నిధులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో సహకారం అందడం లేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటోందని ఆరోపించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను కూడా అవమానించేలా బీజేపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని తీవ్రంగా తప్పుపట్టారు.

కొంతమంది నేతలు తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, దానిని తక్కువ చేసి చూపడం తగదని పేర్కొన్నారు.బీజేపీ తెలంగాణకు ద్రోహం చేసిందని ఆరోపిస్తూ, "ఒక ఓటు రెండు రాష్ట్రాలు" అన్న వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటులో ఆలస్యం కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇక బీఆర్ఎస్ నాయకత్వంపై కూడా ఘాటు విమర్శలు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఒకే రీతిలో రాజకీయాలు చేస్తున్నాయని, పరస్పరం సహకరిస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని గతంలో బీజేపీ నేతలు చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, వాటిపై నిజాయితీగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలు కుంభకోణాలపై సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అయితే కేంద్రం మాత్రం ఆ దిశగా ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. నిజంగా బీఆర్ఎస్‌తో సంబంధం లేకపోతే కేంద్రం వెంటనే విచారణకు ఆదేశించాలని సవాల్ విసిరారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కూడా మంత్రి తీవ్రంగా స్పందించారు. కేటీఆర్.. రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలు అసభ్యకరమని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ మానవతా దృక్పథం కలిగిన నాయకుడని, అలాంటి వ్యక్తిని విమర్శించడం తగదని పేర్కొన్నారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా ఈ సందర్భంగా వివరించారు. ధాన్యం, మొక్కజొన్న, వరి కొనుగోళ్లపై ప్రతిరోజూ ముఖ్యమంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు.




రైతు రుణమాఫీపై మాట్లాడుతూ, ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి 21 వేల కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. దేశంలో ఇంత భారీ స్థాయిలో రుణమాఫీ చేసిన ప్రభుత్వం తెలంగాణేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలా విడతల వారీగా కాకుండా సమగ్రంగా అమలు చేశామని వివరించారు.

వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం సదస్సులు నిర్వహిస్తూ, శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సబ్సిడీ ద్వారా ఆధునిక యంత్రాలు అందిస్తున్నామని, రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తంగా తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ఉధృతమవుతోంది. పరస్పర ఆరోపణలు, సవాళ్లతో రాజకీయ వేడి పెరుగుతుండగా, రాబోయే రోజుల్లో ఈ పరిణామాలు మరింత కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

## పేదల ముంగిటకే 'ప్రజాపాలన'

నేలకొండపల్లి వెలుతురు మే 06:

"రాష్ట్రంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా, పాలనను నేరుగా వారి గడప వద్దకే తీసుకువచ్చాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**రైతు పక్షపాతి మన ప్రభుత్వం...**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని విమర్శించారు. "నాడు వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు విముక్తి కల్పించామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల సాయం అందిస్తున్నామని వివరించారు.

**సొంతింటి కల సాకారం...**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు గృహ కల్పన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. "ఇప్పటికే పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేశాం. మే నెలాఖరు నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం" అని ప్రకటించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**మహిళా సాధికారతే లక్ష్యం...**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.a



# వైద్య, ఆరోగ్యశాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం

- అతి త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం లు, నర్సింగ్ ఆఫీసర్ల ఫలితాలు విడుదల చేస్తాం.
- విద్యా, వైద్య, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం.
- బాలసదనాలను ప్రభుత్వ, CSR నిధులతో అభివృద్ధి చేస్తాం.
- అంగన్వాడీలను, బాల సదనాలను కాపాడుకునే గురుతర బాధ్యత ప్రభుత్వానిది.
- అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తాం.
- వికలాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు.
- నారాయణఖేడ్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.

నారాయణఖేడ్ వెలుతురు మే 06:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ అమలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్





మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బాలసదనం నూతన భవనాన్ని స్థానిక ఏమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్ గార్లతో గారి కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామన్నారు. త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు . రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం , ప్రీ స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో ANM లు, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం వికలాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ ప్రక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సీడీపీఓ సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సూచన
- హుస్నాబాద్ ఐడీఓసీ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ
- ఉద్యోగుల హాజరు, విధులపై మంత్రి సమీక్ష
- ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశం
- సమస్యల పరిష్కారంలో మానవతా దృక్పథం అవసరం
- సమయపాలన పాటించాలన్న మంత్రి సూచనలు
- పెండింగ్ పనులపై ఆరా తీసిన మంత్రి

వెలుతురు, హుస్నాబాద్ మే 06:

హుస్నాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ)లో ఉన్న ఆర్డీవో కార్యాలయాన్ని



రాష్ట్ర మంత్రి పొన్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ, ఉద్యోగుల హాజరు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రామ్మూర్తితో మాట్లాడిన మంత్రి, కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వస్తున్నందున, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారితో మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడటం, వారి సమస్యలను శ్రద్ధగా వినడం ప్రతి అధికారికి కర్తవ్యమని తెలిపారు.

సమయపాలన విషయంలో కూడా మంత్రి కఠినంగా వ్యవహరించారు. కార్యాలయానికి సమయానికి హాజరుకావడం, విధులను సమర్థవంతంగా నిర్వహించడం తప్పనిసరి అని హెచ్చరించారు. ఆలస్యాలు, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరాలంటే అధికారులు అందుబాటులో ఉండాల్సిందేనని మంత్రి పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు.

ఐడీఓసీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులపై కూడా మంత్రి ఆరా తీశారు. ఫైళ్ల పరిష్కారంలో ఆలస్యం ఎందుకు జరుగుతోందో తెలుసుకుని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పథకం అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అవినీతి, ఆలస్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హెచ్చరించారు.

మొత్తంగా హుస్నాబాద్ ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ఈ ఆకస్మిక తనిఖీల ద్వారా అధికారుల పనితీరును మెరుగుపరచాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు కొనసాగుతాయని మంత్రి వెల్లడించారు.

## కాంగ్రెస్ యువ నేత దూడం వెంకట రమణకు అరుదైన గౌరవం



- తెలంగాణ హండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకం
- ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు

హైదరాబాద్ వెలుతురు మే 06:

తెలంగాణ కాంగ్రెస్ యువ నేత, టీపీసీసీ అధికార ప్రతినిధి దూడం వెంకట రమణకు అరుదైన గౌరవం లభించింది. సుదీర్ఘ కాలం పార్టీలో వివిధ విభాగాల్లో సేవలు అందించిన ఆయనకు... తెలంగాణ రాష్ట్ర హండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బుధవారం నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో ఆయన చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యలపై స్పందించినందుకు ఈ గుర్తింపు లభించిందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశాయి. అయితే, ఈ సందర్భంగా దూడం వెంకట రమణ మాట్లాడుతూ... ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితర పార్టీ పెద్దలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ వివక్షపై పోరుకు సిద్ధం కావాలి

- టీడబ్ల్యూజేఎఫ్, జీహెచ్‌జే సొసైటీ ల పిలుపు

హైదరాబాద్, వెలుతురు మే 06:

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (జీహెచ్‌జేహెచ్ ఎస్) అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చర్చించేందుకు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల నిర్వహించిన సొసైటీల సమావేశానికి తమ సొసైటీని ఆహ్వానించకపోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే ఈ సమావేశానికి కేవలం నాలుగు జర్నలిస్టు సొసైటీలను మాత్రమే పిలిచి,తమ సొసైటీని పక్కన పెట్టారని, దీని వెనక కొందరి కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు. తమకు రావా



ల్సిన హక్కులను కాలరాసేందుకే కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ వివక్ష చూపుతున్నారని వారు మండిపడ్డారు. గతంలో కూడా పలు మార్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జరిగిన సొసైటీల సమావేశాలకు కూడా తమ సొసైటీని ఆహ్వానించలేదని వారు ధ్వజమెత్తారు. 2008 లో ఏర్పడిన తమ సొసైటీని విస్మరించడం బాధాకరమని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎన్నో ఏళ్ళుగా పని చేస్తున్న 1350 మంది జర్నలిస్టులు తమ సొసైటీ లో సభ్యులుగా ఉన్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమని అన్నారు. తమ సొసైటీ లో సభ్యులుగా ఉన్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరైంది కాదని అన్నారు.

**ప్రభుత్వ వైఖరిపై యుద్ధం**

సచివాలయంలో జరిగిన సమావేశం ఫలితాలను నిశితంగా గమనిస్తున్నామని, అక్కడ తీసుకునే నిర్ణయాల ఆధారంగా తమ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని వారు స్పష్టం చేశారు.తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదనీ, అయితే కొందరు జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల మంత్రికి, అధికారులకు తప్పుడు సమాచారమిచ్చి దూరం పెడుతున్నారని ఆరోపించారు. "తమ సొసైటీ పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే... సొసైటీ సభ్యులంతా యుద్ధానికి సిద్ధం కావాలని వారు సభ్యులకు పిలుపునిచ్చారు.కేవలం నాలుగు సొసైటీలకే మంత్రి సమావేశంలో ప్రాధాన్యం ఇవ్వడమనేది పక్షపాతమని,తమను దూరం పెట్టడం వెనుక ఉన్న శక్తుల కుట్రను ఎండగడతామని వెల్లడించారు. "జర్నలిస్టుల సంక్షేమం విషయంలో పక్షపాత ధోరణి సరైంది కాదని, తమ సొసైటీ సభ్యుల ప్రయోజనాల కోసం ఎలాంటి పోరాటానికైనా వెనుకాడబోమని వారు హెచ్చరించారు.

# రెవెన్యూ రికార్డులు పన్నుల కోసమే

- వాటి ఆధారంగా యాజమాన్య హక్కులు రావు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ భూములపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- 600 ఎకరాల అటవీ భూములపై దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం
- పట్టా లేకుంటే యాజమాన్య హక్కులు రావని వ్యాఖ్య
- హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుకు మద్దతు
- 600 ఎకరాలు అటవీ భూమిగానే కొనసాగుతాయని ఆదేశం
- పహాణీలు, ఫసల్ పట్టీలు సరిపోవని స్పష్టీకరణ
- అసలు డాక్యుమెంట్లు చూపలేకపోయిన అప్పీలుదారులు
- నిజాం కాలం గెజిట్ నోటిఫికేషన్‌కు ప్రాముఖ్యత
- దశాబ్దాల న్యాయపోరాటానికి ముగింపు
- పినపాక మండలం కాల్వలనాగారం భూముల వివాదం పరిష్కారం
- అటవీ భూముల రక్షణకు న్యాయస్థానం మద్దతు

వెలుతురు పినపాక మే 06:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం కాల్వలనాగారం పరిధిలోని సర్వే నంబర్ 81లో ఉన్న 600 ఎకరాల భూమిపై ఈ వివాదం నెలకొంది. ఈ భూమిని అటవీ భూమిగా గుర్తిస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వులు యథాతథంగా కొనసాగుతాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి ధర్మాసనం ఈ మేరకు బుధవారం తుది తీర్పు వెలువరించింది.


ఈ వ్యవహారంపై గతంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. కేవలం పహాణీలు, ఫసల్ పట్టీలు వంటి రెవెన్యూ రికార్డుల ఆధారంగా యాజమాన్య హక్కులు



సాధ్యం కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ రికార్డులు కేవలం పన్నుల వసూలు కోసం మాత్రమే ఉపయోగపడతాయని, యాజమాన్యాన్ని నిర్ధారించవని స్పష్టం చేసింది.

అప్పీలుదారులు తమ హక్కులను నిరూపించే ప్రామాణిక పత్రాలు సమర్పించలేకపోయారని కోర్టు గమనించింది. మరోవైపు 1950లో నిజాం కాలంలో జారీ చేసిన ఫారెస్ట్ గెజిట్ నోటిఫికేషన్‌కు ప్రాధాన్యం ఇస్తూ, అటవీ భూములుగా గుర్తింపు సరైనదేనని పేర్కొంది.

ఈ తీర్పుతో ఏళ్ల తరబడి సాగిన న్యాయపోరాటానికి ముగింపు లభించింది. అటవీ భూముల పరిరక్షణలో ఇది కీలక నిర్ణయంగా భావిస్తున్నారు.



# విశ్వనగర కలల మధ్య పన్నుల భారంతో హైదరాబాదీలు...!

హైదరాబాద్ నగర పరిపాలన, అభివృద్ధి, పన్నుల విధానం——ఈ మూడు అంశాలు ఎప్పుడూ పరస్పరం ముడిపడి ఉంటాయి. ఒక నగరం "విశ్వనగరం"గా ఎదగాలంటే మౌలిక వసతులు, పారదర్శక పాలన, సమాన న్యాయం, మరియు ప్రజలపై అనవసర భారం లేకుండా ఆదాయ వనరులను సమతుల్యం చేయడం కీలకం. అయితే ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు చూస్తే, ఈ సమతుల్యం కొంత మేరకు భంగం పొందినట్లుగా కనిపిస్తోంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,( Greater Hyderabad Municipal Corporation) పరిధి విస్తరణ, పన్నుల విధానంలో మార్పులు, మరియు రాజకీయ వాగ్దానాల మధ్య వ్యత్యాసం ప్రజల్లో సందేహాలు, అసంతృప్తిని పెంచుతున్నాయి.




కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని, పన్నుల భారాన్ని పెంచబోమని చెప్పిన వాగ్దానాలు ప్రజల్లో ఆశలను కలిగించాయి. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి భిన్నంగా ఉందనే అభిప్రాయం విస్తృతంగా వినిపిస్తోంది. ఉచిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి రావడం ఒక వైపు అయితే, ఆ తర్వాత నగరవాసులపై పన్నుల రూపంలో భారం మోపడం మరో వైపు ప్రజాస్వామ్య నైతికతను ప్రశ్నించే అంశంగా మారింది. అభివృద్ధి కోసం ఆదాయం అవసరమనే వాదన సబబే అయినా, ఆ ఆదాయం సేకరణలో సమానత్వం, స్పష్టత, మరియు న్యాయం ఉండాలి.

జీహెచ్ఎంసీ విస్తరణలో భాగంగా 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయడం ఒక పెద్ద పరిపాలనా నిర్ణయం. ఈ విలీనంతో నగర పరిమాణం పెరగడం, మౌలిక సదుపాయాల విస్తరణకు అవకాశాలు ఏర్పడటం వంటి ప్రయోజనాలు ఉన్నప్పటికీ, పన్నుల విధానంలో ఏర్పడిన అసమానతలు సమస్యలకు దారితీశాయి. పాత జీహెచ్ఎంసీ పరిధిలో రెంటల్ వాల్యూ ఆధారంగా ప్రాపర్టీ టాక్స్ వసూలు చేస్తుండగా, కొత్తగా విలీనం చేసిన ప్రాంతాల్లో క్యాపిటల్ వాల్యూ ఆధారంగా టాక్స్ వసూలు చేస్తున్నారు. ఒకే నగరంలో రెండు వేర్వేరు పన్ను విధానాలు అమల్లో ఉండటం సహజంగానే ప్రజల్లో అయోమయాన్ని కలిగిస్తోంది.

ఈ అయోమయం కేవలం సిద్ధాంతపరమైనది మాత్రమే కాదు, ఆర్థికంగా కూడా ప్రభావం చూపుతోంది. అదే ప్రాంతంలో నివసించే ఇద్దరు వ్యక్తులు, ఒకరు పాత జీహెచ్ఎంసీ పరిధిలో ఉండగా, మరొకరు విలీన ప్రాంతంలో ఉంటే, ఇద్దరూ చెల్లించే పన్నుల్లో భారీ తేడా ఉండే అవకాశం ఉంది. ఇది సమానత్వానికి విరుద్ధం. పన్ను విధానం ప్రజలపై సమానంగా అమలవ్వాలి అన్న సూత్రానికి ఇది వ్యతిరేకంగా కనిపిస్తోంది.

ఇదే అంశంపై మీర్‌పేట్, బడంగ్‌పేట్ ప్రాంతాల ప్రజలు హైకోర్టును ఆశ్రయించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తుంది. న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినా, అధికారులు పన్ను వసూళ్లను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రజలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం అంటే పరిపాలనా వ్యవస్థలో ఎక్కడో లోపం ఉందని అర్థం.

ఇంకా ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, జీహెచ్ఎంసీ పరిధిని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ వరకు విస్తరించడం. ఇది నగర అభివృద్ధికి ఒక పెద్ద అడుగు అయినప్పటికీ, ఈ విస్తరణతో పాటు పన్నుల విధానాన్ని ఏకరీతిగా మార్చకపోవడం సమస్యలను పెంచుతోంది. విస్తరణతో ఆదాయం పెరగడం సహజమే. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.2038 కోట్లుగా ఉన్న ప్రాపర్టీ టాక్స్ వసూళ్లు, 2025 26లో రూ.2558 కోట్లకు పెరగడం ఇదే సూచిస్తుంది. కానీ ఈ పెరుగుదల ప్రజలపై అదనపు భారం మోపడం ద్వారా వస్తే, అది స్థిరమైన అభివృద్ధికి అనుకూలం కాదు.

అధికారులు చెప్పినట్లు, విస్తరణ కారణంగా ఆదాయం పెరిగిందనేది ఒక కోణం. అయితే క్యాపిటల్ వాల్యూ ఆధారంగా పన్ను విధించడం కూడా పెరుగుదలకు కారణమని వారు అంగీకరిస్తున్నారు. అంటే, పన్ను విధానంలో మార్పులు ప్రజలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించి, నగరమంతటా ఒకే విధమైన పన్ను విధానం అమలు చేయాల్సిన అవసరం ఉంది.

ముంబయి, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో క్యాపిటల్ వాల్యూ ఆధారంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఉదాహరణగా చూపించడం సరైనదే. కానీ ప్రతి నగరానికి తన ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. అక్కడి విధానాలను యథాతథంగా అమలు చేయడం కంటే, స్థానిక అవసరాలు, ప్రజల ఆర్థిక స్థితి, మరియు నగర నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలి. లేదంటే, అభివృద్ధి పేరుతో అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది.

ఇంకా ఒక ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, జీహెచ్ఎంసీ వార్డులను 150 నుండి 300కి పెంచే ఆలోచన. ఇది పరిపాలనను ప్రజలకు దగ్గర చేయడానికి ఉపయోగపడవచ్చు. కానీ ఎన్నికలకు ముందే పన్నుల భారాన్ని పెంచడం ప్రజల్లో అసంతృప్తిని పెంచే అవకాశం ఉంది. ప్రజలు అభివృద్ధిని స్వాగతిస్తారు, కానీ అది తమపై భారంగా మారితే ప్రశ్నిస్తారు.

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం చేయాల్సింది ఏమిటంటే——మొదటగా పన్నుల విధానంలో స్పష్టత తీసుకురావాలి. ఒకే నగరంలో రెండు విధానాలు ఉండకూడదు. రెండవది, ప్రజలతో సంప్రదింపులు జరపాలి. వారి అభిప్రాయాలను తెలుసుకుని, వాటిని పరిగణలోకి తీసుకోవాలి. మూడవది, పన్నుల పెంపు అవసరమైతే, దాని కారణాలను పారదర్శకంగా వివరించాలి. అభివృద్ధి కోసం ఎంత ఖర్చు అవుతుంది, ఆ డబ్బు ఎక్కడ వినియోగిస్తారు అన్న విషయాలు ప్రజలకు తెలియజేయాలి. ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజల నమ్మకాన్ని సంపాదించాలి. అది వాగ్దానాలతో కాదు, కార్యాచరణతో సాధ్యం. ఒకసారి నమ్మకం కోల్పోతే, తిరిగి పొందడం చాలా కష్టం. హైదరాబాద్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో ఈ నమ్మకం మరింత కీలకం.

మొత్తానికి, హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడం ఒక గొప్ప లక్ష్యం. కానీ ఆ ప్రయాణంలో ప్రజలపై అనవసర భారాలు మోపకుండా, సమానత్వాన్ని కాపాడుతూ, పారదర్శకంగా ముందుకు సాగాలి. లేకపోతే, అభివృద్ధి పేరుతో తీసుకునే నిర్ణయాలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచి, ఆ లక్ష్యాన్ని దూరం చేసే ప్రమాదం ఉంది.



మన్నారం నాగరాజు.
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

# యంత్రాల ప్రపంచంలో... మనిషిని వెతుకుదాం రండి!

ఈ రోజుల్లో మనం ఎంత వేగంగా పరుగెత్తుతున్నామో, అంత వేగంగా మన మూలాలను, విలువలను కోల్పోతున్నాం. మనిషి వేగానికి అంతులేకుండా పోయింది. నిన్నటి వరకు ఇంటి పెద్దలకు పాదాభివందనం చేసి, వారి దీవెనలు కోరిన చేతులు, నేడు సెల్‌ఫోన్ స్క్రీన్‌ను స్క్రోల్ చేయడానికే పరిమితమవుతున్నాయి. తల్లిదండ్రుల హితవును పెడచెవిన పెట్టే పిల్లలు, సోషల్ మీడియాలో స్నేహితులు పెట్టే చిన్న చిన్న కామెంట్లకు కూడా స్పందిస్తూ మురిసిపోతున్నారు. ఇది కేవలం ఒక తరం మార్పు మాత్రమే కాదు ఇది నాగరికత యొక్క అంతరంగిక పతనం. మనిషి శరీరంతో ఇక్కడే ఉన్నాడు, కానీ మనసు వేరొక లోకంలో, వర్చువల్ ప్రపంచంలో విహరిస్తోంది. ఆర్థిక సంపద పెరుగుతోంది, భౌతిక సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి, కానీ మానసిక సంపద మాత్రం అడుగంటిపోతోంది. ఇళ్ళు పెద్దవి అవుతున్నాయి, ప్లాట్ల విస్తీర్ణం పెరుగుతోంది, కానీ గుండె గదులు చిన్నవి అవుతున్నాయి. ఈ పరిస్థితిలో మనం కాస్త ఆగి, మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తెలుగు సంస్కృతి అనేది వేల సంవత్సరాల నాటి మహత్తర వారసత్వం. 'అతిథి దేవో భవ' అని, వచ్చిన అతిథిని భగవంతునిగా భావించిన సంప్రదాయం మనది. 'మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ' అని జీవన సూత్రాలను అందిపుచ్చుకున్న సమాజం మనది. కానీ, నేడు ఆ విలువలను మనం ఎక్కడో బజారులో వదిలేశామేమో అనిపిస్తుంది. పక్కింటి వారికి పలకరింపు చెప్పే తీరిక లేని, బాధ్యత మరచిన సమాజంలో మనం బతుకుతున్నాం. కష్టాల్లో ఉన్న పొరుగువారిని పలకరించే ఓపిక లేదు, అవసరంలో ఉన్న వారికి సహాయం చేసేంత సమయం లేదు. అందరూ తమ తమ ప్రపంచాల్లో, మేము చాలా బిజీ అనే ముసుగులో ఒంటరిగా బతుకుతూ, ఆ ఒంటరితనాన్ని కూడా గొప్పగా భ్రమపడుతున్నారు.ఒక రైతు తన పొలంలో పడే చెమటను చూసి సిగ్గుపడుతున్న కొడుకు, తన తండ్రి రైతు అని చెప్పుకోవడానికి సంకోచిస్తున్నాడు. అదే వ్యక్తి హోటల్‌లో కూర్చుని, 'రైతే రాజు' అని వాట్సాప్ స్టేటస్ పెడతాడు. ఇది మన ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. పై మెరుగు ఉన్నా, లోపల తుప్పు పట్టిన మనస్తత్వం. నిజమైన సంపద బ్యాంక్ బ్యాలెన్స్‌లో ఉండదు అది మనసులో ఉంటుంది. నిజమైన విజయం ఉద్యోగ హోదాలోనో, కారు నెంబర్ ప్లేట్లలోనో ఉండదు అది మీ నడతలో, మీరు ఎదుటివారిని గౌరవించే తీరులో ఉంటుంది.మన పెద్దలు ఎప్పుడూ చెప్పేవారు.ఇచ్చే చేయి, తీసుకొనే చేయి కంటే గొప్పది. కానీ నేడు ఆ మాట ఎంతమంది గుర్తుంచుకుంటున్నారు? కష్టంలో ఉన్న వ్యక్తికి సహాయం చేయడానికి ముందు, ఆ దృశ్యాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, ఎన్ని లైకులు వచ్చాయో చూసుకోవడమే నేటి మనిషి ప్రాధాన్యత. లైకులు, కామెంట్లు, షేర్లు ఇవే నేటి మనిషికి ఆక్సిజన్‌గా మారాయి. కానీ, అలసిన మనస్సుతో రాత్రి ఒంటరిగా పడుకున్నప్పుడు, ఏ సోషల్ మీడియా మిమ్మల్ని ఓదార్చదు. అప్పుడు మీకు తోడుగా ఉండేది మీరు ఇతరులకు ఇచ్చిన ప్రేమ, చూపిన గౌరవం మాత్రమే.సంస్కారం అనేది బట్టల్లో ఉండదు, అది భాషలో ఉంటుంది, ఆచరణలో ఉంటుంది. ఒక నిమిషం ఆలోచించండి మీ పిల్లలకు మీరు ఏమి నేర్పిస్తున్నారు? ఇంగ్లీషులో మాట్లాడటం, కంప్యూటర్ వాడటం, పరీక్షల్లో 99 శాతం మార్కులు సాధించడం ఇవి మాత్రమే జీవితం అని నమ్ముతున్నారా? పెద్దలను గౌరవించడం, అబద్ధం చెప్పకూడదని తెలుసుకోవడం, తోటివారి బాధను అర్థం చేసుకోవడం, తప్పు చేసినప్పుడు పశ్చాత్తాపంతో క్షమాపణ చెప్పడం ఇవి నేర్పించకపోతే, మీ పిల్లలు వేల సంఖ్యలో సర్టిఫికెట్లు సంపాదించినా, వారు నిజమైన మనుషులుగా ఎదగలేరు. మన తెలుగు సంప్రదాయంలో పెద్దలు చెప్పింది పెద్ద వాక్యం అనే నానుడి ఉంది. నేటి తరానికి పెద్దల అనుభవం పాత చింతకాయ పచ్చడిలా అనిపిస్తోంది. నాకు తెలుసు, నేను చదివాను, నేను చూశాను అని అహంకారంతో మాట్లాడే యువత, జీవితంలో తొలి ఎదురుదెబ్బ తగిలినప్పుడు తట్టుకోలేక కుప్పకూలిపోతున్నారు. ఎందుకంటే, విలువల పునాది లేని జీవితం, చిన్నపాటి గాలికే కూలిపోతుంది. డిగ్రీలు ఉండొచ్చు, ఉద్యోగం ఉండొచ్చు, సొంత ఇల్లు ఉండొచ్చు, కానీ మంచి విలువలు లేని జీవితం



శూన్యం.ఒక విదేశీ నిపుణుడు భారతదేశాన్ని సందర్శించినప్పుడు ఒక అద్భుతమైన విషయాన్ని గమనించారు. ఆయన అన్నారు, మీ దేశంలో పేదరికం ఉండొచ్చు, కానీ మీ ప్రజల కళ్లలో ఒక ప్రత్యేకమైన మెరుపు ఉంది అది ఆత్మగౌరవం మరియు సంతోషం. ఆ మెరుపు ఎక్కడి నుండి వచ్చింది? అది కుటుంబ బంధాల నుండి వచ్చింది. పండగలు, పూజలు, పక్కింటి వారితో పంచుకునే ఆత్మీయత నుండి వచ్చింది. ఆ వేళ్లు బలహీనపడితే చెట్టు పడిపోతుంది. మనం ఆధునికత పేరుతో ఆ వేళ్లను నరికేసుకుంటున్నామేమో అనిపిస్తుంది.ప్రతి రోజు మన జీవితంలో ఒక్కసారైనా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈ రోజు నేను ఎవరికైనా మేలు చేశానా? ఎవరినైనా నొప్పించానా? నా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించానా?అని అడుగుకోగలిగిన వ్యక్తి మాత్రమే నిజమైన మనిషి. విలువలు పాటించడం అంటే బలహీనత కాదు, అది ఒక గొప్ప శక్తి. నిజం చెప్పే ధైర్యం ఉన్న వ్యక్తి చాలా అరుదు అతనే నేటి యుగపు నిజమైన వీరుడు.మన ఇళ్లలో టీవీలు, స్మార్ట్‌ఫోన్లు, హైస్పీడ్ ఇంటర్నెట్ అన్నీ ఉన్నాయి. కానీ సాయంత్రం కుటుంబమంతా కలిసి కూర్చుని, కాసేపు హాయిగా మాట్లాడుకున్న రోజు ఎప్పటికైనా గుర్తుందా? నాన్న ఆఫీసు కష్టాలు, అమ్మ ఇంటి పనులు, పిల్లల పాఠశాల విషయాలు ఇలా అందరూ కలిసి నవ్వుకున్న ఆ క్షణాలు ఎక్కడికి పోయాయి? ఆ క్షణాలను మనం ఏ యాప్స్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోలేం, ఏ ధనంతోనూ కొనలేం. అవి మన చేతుల్లోనే ఉన్నాయి కాస్త శ్రద్ధ వహిస్తే మళ్లీ మన జీవితాల్లోకి ఆ ఆనందాన్ని తీసుకురావచ్చు.

డిగ్రీ సర్టిఫికెట్లు పట్టుకున్న ప్రతి ఒక్కరూ విద్యావంతులు కాదు. ఎదుటివారి బాధను అర్థం చేసుకునేవాడే నిజమైన విద్యావంతుడు. తన వేతనం కంటే రోగి నొప్పికి ప్రాధాన్యతనిచ్చే డాక్టరు, ప్రజల కోసం నిద్రపోలేని నాయకుడు, బాధ్యతను బాధ్యతగా భావించే ఉపాధ్యాయుడు వీరిలోనే సమాజం మనుగడ సాగుతుంది. ఈ నిర్వచనాలను మనం మర్చిపోయినప్పుడే సమాజం దెబ్బతింటుంది.ప్రియమైన యువతరమా, మీరు ఈ దేశపు భవిష్యత్తు. మీ చేతుల్లోనే తెలుగు సంస్కృతి, తెలుగు భాష, మరియు తెలుగు మనసు భద్రంగా ఉండాలి. మీరు ఎంత ఎత్తుకు ఎదిగినా, మీ వేళ్లు మట్టిలో ఉండాలి. మీరు ప్రపంచం ఎంత తిరిగినా, మీకు దారి చూపే దిక్సూచి మీ ఇంట్లో తల్లిదండ్రులు. వారి ఎదురుచూపులు వ్యర్థం కాకూడదు.జపాన్ దేశాన్ని ఒకసారి చూడండి. అత్యాధునిక సాంకేతికతలో ప్రపంచానికి ఆదర్శంగా ఉన్నా, తమ సంప్రదాయాలను, క్రమశిక్షణను, గౌరవ భావాలను వారు వదులుకోలేదు. అందుకే వారు అందరికంటే భిన్నంగా, గొప్పగా ఉన్నారు. మనం కూడా అలాంటి ఆదర్శాన్ని అందుకోవడానికి మన దగ్గర అన్నీ ఉన్నాయి కావలసింది కేవలం మన విలువలను మనం గుర్తుంచుకోవడం మాత్రమే.చివరగా ఒక్క మాట.మీరు ఎంత గొప్పగా జీవించినా, మీరు ఈ లోకం నుండి వెళ్ళిపోయినప్పుడు మిమ్మల్ని గుర్తుచేసుకునేది మీ బ్యాంక్ బ్యాలెన్స్ కాదు, మీ హోదా కాదు. మీరు ఇతరులకు చేసిన మేలు, మీరు ఇచ్చిన ప్రేమ, మీరు చూపిన దయ మాత్రమే మిమ్మల్ని అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిపి ఉంచుతాయి. ఆ విలువలను మర్చిపోకండి, అవే మిమ్మల్ని అమరులుగా చేస్తాయి.విలువలున్న మనిషి పేదగా ఉన్నా గొప్పవాడే,విలువలు లేని మనిషి ధనవంతుడైనా నిరర్థకుడే.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# రైతుల అభివృద్ధి సహకార శాఖ ధ్యేయం

మునుగోడు వెలుతురు మే 06:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా ఈరోజు మునుగోడు కేంద్రంలో రైతు వేదిక నందు ది నలగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మునుగోడు మేనేజర్ రాగిణి గారి అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ గారి హాజరైనారు, మరియు నియోజకవర్గం లోని సహకార సంఘం అధ్యక్షులు ,మునుగోడు నియోజకవర్గం లోని 5 సహకార సంఘాలు ద్వారా నియోజకవర్గంలోని రైతులకు అందుతున్న సేవలను పి. సుఖేందర్ కార్యదర్శి గుర్తుచేస్తూ ఇందులో ముఖ్యంగా నియోజకవర్గంలో సహకార సంఘాల ద్వారా ప్రతి గ్రామంలో ని రైతులకు పంట రుణములు 2025 26 సంవత్సరంలో దాదాపు 2016 మందికి గాను 36 కోట్ల 80 లక్షల రూపాయలు రుణాలు పంపిణీ చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16 కోట్ల 14 లక్షలు రుణమాఫీ అయిందని తెలియజేశారు నియోజకవర్గంలోనీ రైతులకు కావలసిన విత్తనములు విరివిరిగా అమ్మకాలు గారికి దాదాపు 16 కోట్ల వ్యాపారాన్ని రైతులకు అందుబాటు నుంచి సేవలు చేయడం జరుగుతుంది అదే విధంగా ఇట్టి సంఘాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని సేకరించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు రబ్బి సీజన్లో 50వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 10 కోట్ల డబ్బులు జమ జరిగేటట్లు చేశారు ఇట్టి 5 సంఘాల్లో 2025 26 సంవత్సరంలో నూతన సభ్యత్వాలు చేర్చుకోవడం జరిగింది. ఇట్టి సంఘాలు ప్రతి సంవత్సరంలో ఆడిట్ రిపోర్ట్ ప్రకారంగా దాదాపు 30 లక్షల లాభాల్లో ఉన్నాయి ఇటి 5 సంఘాల్లో మునుగోడు కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు 100 MT గోదాం కొత్తగా నిర్మించి ఆఫీసుకు రెండు అంతస్తు బిల్డింగ్ కట్టడం జరిగింది అదేవిధంగా రైతు సేవ సహకార సంఘం చండూరు నందు 500 మెట్రిటన్ గోడౌన్ నూతనంగా నిర్మించిన నిర్మాణంలో ఉన్నది అదే విధంగా చండూరు మండల రైతులకు మరింత సేవ చేసేందుకు గోదాము నందు అట్టి ప్రాంత రైతులకు ఎరువులు నమ్మకం జరుపుటకు తెరట్టుపల్లి నందు గోదాము ఏర్పాటు చేయనైనది. ఇట్టి సంఘాల ద్వారా రైతులకు మరింత సేవ చేయాలని సహకార సంఘాల చైర్మన్ లను ఆయన కోరారు అదేవిధంగా సహకార కేంద్ర బ్యాంక్ నల్గొండ జిల్లా వారి ద్వారా అందిస్తున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక, గోల్డ్ లోన్, ఫిక్స్ డిపాజిట్లు, గృహ లోన్లను ప్రతి ఒక్క రైతులు వినియోగించుకోవాలని తెలిపారు అదే విధంగా ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీ ద్వారా వస్తున్న వివిధ రకాల మొక్కలను పెంచి పంట దిగుబడి ఎక్కువగా తీసుకోవాలని రైతులకు సూచించారు ఇట్టి కార్యక్రమంలో ADA వేణుగోపాల్ గారు, Mro నరేష్ గారు, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ జ్యోతిర్మయి గారు, సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్ గారు, ఆడిటర్ రేణుక గారు, కమలాకర్ గారు, AMC సెక్రెటరీ రఘుపతి గారు, ఉద్యానవన శాఖ విద్యాసాగర్ గారు, ఏవో మునుగోడు పద్మజ గారు, నియోజకవర్గంలోని AEO లు, నరసింహ, యాదగిరి, వాజిద్ అంబేద్కర్,శివన్నగూడెం సొసైటీ చైర్మన్ బాల నరసింహ, మరియు పాలకవర్గం,ఎన్డీసీ సీబీ బ్రాంచ్ మేజర్ రాగిణి గారు(మునుగోడు ) అనుముల భరత్ గారు(చండూరు ) ఉదయ్ గారు (గుర్రంపోడు) మునుగోడు బ్యాంక్ సూపర్వైజర్ నరేష్,AMC డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, ఎస్ కే హైమద్ ,మరియు నియోజకవర్గంలోని 5 సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు మరియు సంఘ సెక్రెటరీలు ,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## కొంపల్లి నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన లావణ్య.



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 6:

కొంపల్లి నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన లావణ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరు వెంకట శేషాచారి.

చెట్ల కొమ్మలు తొలగించాలని కమిషనర్ ని కోరిన గుబ్బల లక్ష్మీనారాయణ ఆలూరి వెంకట శేష చారి.

బుధవారం కొంపల్లిలోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఇటీవల నూతన డిప్యూటీ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన లావణ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకుల గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి అదేవిధంగా ప్రస్తుతం పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని శానిటేషన్ సమస్య తీవ్రంగా లోపించిందని అలాగే రోడ్లు కూడా బాగా డామేజ్ అయ్యాయి అని త్వరలో పర్యటించి సమస్యలు పరిష్కారం చేయాలని కొన్ని సమస్యలపై వారిని విజ్ఞప్తి చేయడం జరిగింది. కాలనీ వాసి ప్రకాష్ రావు ఫిర్యాదు మేరకు చెట్ల కొమ్మలు నరికి ఎక్కడకక్కడ ఇష్టానుసారంగా నరికి పడవేయటం దాన్ని ఎవరు పట్టించుకోకుండా ఉండడంపై మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి మరియు గుబ్బల లక్ష్మీనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళవలసి వస్తుందని వారికి చెప్పటం జరిగింది.త్వరలో శానిటేషన్ పై పర్యటిస్తారని హామీ ఇచ్చారూ. ఈ కార్యక్రమం లో జనప్రియ అపార్ట్మెంట్స్ ఏ బ్లాక్ అధ్యక్షుడు రమేష్, గోవిందస్వామి, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 06:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు నాయకులు సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టిపిసిసి ప్రొటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, సర్పంచ్లు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు భారీఎత్తున పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు ఉత్తర్వులతో మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వెదిరె హన్మంత్ రెడ్డి

- **ఆరుట్ల గ్రామంలోని కూరగాయల మార్కెట్ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తాం**
- **మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి పాలకవర్గం సభ్యులు**

మంచాల వెలుతురు మే 06:



మంచాల మండలం గత కొన్ని నెల ల క్రితం రద్దయిన వ్యవసాయ సహ కార సంఘం పాలకమండలి హైకోర్టు ఉత్తర్వులతో కొత్త పాలక మండలి ఏర్పాటు అయ్యే వరకు మళ్లీ పాత పాలక మండలి సభ్యులే పదవుల్లో కొనసాగాలి అని హైకోర్టు తీర్పు ఇ వ్వడంతో బుధవారం రోజుమంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మ న్ గా వెదిరె హన్మంత్ రెడ్డి పాలక మండలి సభ్యులు బాధ్యతలు చే పట్టారుఈ సందర్భంగా చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ

ఆరుట్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న కూరగాయల మార్కెట్ పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తాం అని అన్నారు ప్రభుత్వం నుండి రైతులకు సంబంధించి ఎలాంటి స్కీములు ప్రజల రైతులకు అందేలా కృషి చేస్తాం పాలకమండలి బలోపేతానికి కృషి చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోద్ర మోని యాదయ్య ముదిరాజ్ డైరెక్టర్లు జెనిగే వెంకటేష్ యాదవ్ కొంగర జనార్దన్ రెడ్డి సత్యనారాయణ సహకారబ్యాంక్ సీఈవో అచ్చన రమేష్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అస్మత్ పూర్ లో వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మంచాల వెలుతురు మే 06:



మంచాల మండలం అస్మత్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు అనంతరం ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే మల్ రెడ్డి.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు నూతనంగా ఏర్పడి ప్రగ తిపథంలో సాగుతున్న అస్మత్ పూర్ గ్రామంలోఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో వర్ధిల్లాలని వేడుకున్నట్లుఆయన చెప్పారు సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ ప ల్లెలు పుట్టినిల్లులాంటివని ఎమ్మెల్యే అన్నారం ప్రజల నమ్మకాలను గౌరవించేలా పండుగలు ఆల యాల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో అస్మత్ గ్రామ సర్పంచ్ శివ యాదవ్ మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి వి ఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు విం జమూరి ప్రేమకర్ రెడ్డి కొంగర విష్ణువర్ధన్ వేణుగోపాలరావు జెనిగే వెంకటేష్ యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పా ర్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంఘాల అధ్యక్షుడు కంబాల పల్లి భాస్కర్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్



మంచాల వెలుతురు మే 06:

మంచాల మండలం కేంద్రంలోని దండేటికార్ శర్పంచి ఫంక్షన్ హాలో జరిగిన ప్రజాసంఘాల అధ్య క్షుడు కంబాలపల్లి భాస్కర్ కుమార్తె వివాహంలో పాల్గొని నూతన దంపతులు తేజశ్రీ జగదీష్ లను ఆశీర్వదించిన వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పాండాల యాదయ్య గౌడ్ వంపల్లి వెంకట్ రెడ్డి మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగారి యాదగిరి ఆరుట్ల ఇందిరమ్మ క మిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గ రాములు మారలక్ష్మణ్ బుట్టికృష్ణ ముదిరాజ్ ఆమంచ కృష్ణ ఊ దరి నరసింహ లచ్చగారి జంగారెడ్డి ఊదరి సుదర్శన్ పిడుగు రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొ న్నారు

# విద్యాభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ చేయూత

- **అబ్దుల్లాపూర్ మెట్ లో విద్యార్థులకు స్కూల్ కిట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ తుపాకుల రవి**






అబ్దుల్లాపూర్ మెట్ వెలుతురు మే 06:

విద్యాభివృద్ధికి, అనాథ, నిరుపేద పిల్లల అభ్యున్నతికి రిలయబుల్ ట్రస్ట్ చేయూతనిస్తుందని ఆ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. అబ్దుల్లాపూర్ మెట్ లోయువత ఫౌండేషన్ఆధ్వర్యంలో 55 మంది పిల్లలకు రూ. 1.50 లక్షలు విలువైన స్కూల్ కిట్లు, వారి పోషణకు నిత్యవసర సరుకులు ఆయన చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేసి మాట్లాడారు. ఆకలితో ఉన్నవారికి, అభాగ్యులకు సేవ చేయాలనే సంకల్పంతో తాను, కొందరు మిత్రులం కలిసి రిలయబుల్ ట్రస్టును స్థాపించి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్కూల్ కిట్లు, కండరాల క్షీణత, కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు, అనాధ ఆశ్రమాల్లోని పేదల పోషణ కోసం నిత్యవసర సరుకులు, నూతన వస్త్రాలు, దుప్పట్లు అందజేసినట్టు తెలిపారు. కోవిడ్ సమయంలో వేల మందికి ఆహార పొట్లాలు, ఆదివాసీ ప్రాంతాల్లో వరద బాధితులకు పలు రకాలుగా సహకారం అందించామని వివరించారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనేనంత ఇతరులకు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యువత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శోభారాణి, మాజీ సర్పంచి ఎం. ప్రభాకర్, మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వెలుతురు మే 06:

తెలంగాణ లోని అన్ని జాతుల వర్గాలకు న్యాయం చేస్తూ దూదేకుల వర్గానికి అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర దూదేకుల అధ్యక్షులు ఎండీ అజీమొద్దీన్ రాష్ట్రజనరల్ సెక్రెటరీ రాజ్ మమ్మద్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ హుస్సేన్

## మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డిని పాలకమండలి సభ్యులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంచాల వెలుతురు మే 06:

మంచాల మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మంచాల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలోవ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డిని సహకార సంఘం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ ను పాలక మండలి స భ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్యార జంగయ్య నీళ్ల కృష్ణ పారిజాత మాజీ ఎంపిటి సి రావుల మల్లయ్య కాంగ్రెస్ నాయకులు ఎరుకొండ రాములు ఎలమోని యాదయ్య ముదిరాజ్ గ్యార జగన్ ఏర్పుల నరసింహ ఏర్పుల అంజయ్య బొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఈధులకంటి కైలాసం



మునుగోడు వెలుతురు మే 06:

బుధవారం మునుగోడు మండలంలోని కొంపెల్లి శ్రీ కంఠమహేశ్వర ఫంక్షన్ హాల్ లో చీకటిమామిడి గ్రామానికి చెందిన పాలకూరి శ్రీను సోదరుడు అచ్చాలు కుమార్తె సుచరిత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఈధుల కంటి కైలాసం గ్రామ శాఖ కార్యదర్శి తాటికొండ సైదులు పాలకూరి కాటమయ్య పాలకూర బాలరాజ్ కాంగ్రెస్ నాయకులు అనంతస్వామి తదితరులు ఉన్నారు.

# రిటైర్మెంట్ బకాయిలు నెల రోజుల్లో ఏక మొత్తంలో చెల్లించాలి

- **నేడు తేది 7-5-2026 న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారికి వినతి పత్రాల సమర్పణ**

హైదరాబాద్ వెలుతురు మే 06:

రాబోయే 100 రోజుల్లో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తామని జేఏసి నాయకులతో జరిపిన సమావేశంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇప్పటికీ దాదాపుగా 93 మంది పెన్షనర్లు తమకు రావలసిన రిటైర్మెంట్ బకాయిలు రాక ఆవేదనతో, మనో వేదనతో చనిపోయారు. మరి 100 రోజుల్లో చెల్లిస్తాం అంటే దానికి కట్ ఆఫ్ డేట్ ఏమిటో స్పష్టం చేయలేదు.

ఇప్పటికీ దాదాపు 25,000 మంది రిటైర్ అయితే, పైరవీల ద్వారా కావచ్చు, కోర్టు ఆదేశాలతో కావచ్చు.. ఇప్పటి వరకు దాదాపు 4 వేల మందికి చెల్లించినట్లు తెలుస్తుంది. వారు పోగా మిగతా 21 వేల మందికి ముఖ్యమంత్రి చెప్పిన 6





వేల కోట్లు ఏ మూలకు సరిపోవు. కనుక ప్రభుత్వం 100 రోజుల్లో ఏ విధంగా ఎంత మొత్తం ఎలా చెల్లిస్తారో స్పష్టం చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము.

ముఖ్యమంత్రి గారు JAC నాయకులతో జరిగిన చర్చల్లో 100 రోజుల్లో రిటైర్మెంట్ బకాయిలు ఇస్తామన్న విషయాన్ని రాష్ట్రంలోని రిటైర్ అయిన పెన్షనర్లు ఎవరూ కూడా విశ్వసించడం లేదు. ఎందుకంటే ప్రభుత్వ చర్యలు అనుమానాస్పదంగా ఉన్నవి. దానికి ప్రత్యక్ష ఉదాహరణ హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న కుప్పిగంతులే. దాదాపు 6 నెలల నుండి ఇస్తాం.. ఇస్తాం.. అంటున్నారు... కానీ ఇప్పటి వరకు ఇచ్చింది లేదు. రిటైర్మెంట్ బకాయిలు రాక, వైద్యం చేయించుకోవడానికి హెల్త్ కార్డులు చెల్లక నానా ఇబ్బందులు పడుతున్నారు.

అందు కొరకు రాష్ట్రంలోని పెన్షనర్లు అందరూ తమకు రావలసిన బకాయిలు ఇప్పించుటకు గౌరవ గవర్నర్ గారు జోక్యం చేసుకోవాలని కోరుతూ "సామూహిక విజ్ఞాపన పత్రములు" పంపడం జరుగుతుందని పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి రఘునందన్, సామాజిక ఉద్యమకారుడు బక్కా జడ్సన్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కావున పెన్షనర్లు అందరూ తమకు రావలసిన బకాయిలు ఇప్పించాలని కోరుతూ గవర్నర్ గారికి వ్యక్తిగతంగా లేఖలు పంపాలని కోరుతున్నాం. విజ్ఞాపన పత్రము నమూనాను వాట్సప్ ద్వారా పెన్షనర్లు అందరికీ పంపడం జరిగింది.

# మల్కాజ్‌గిరి సీపీ సుమతి సీక్రెట్ ఆపరేషన్

- **కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న తొలి రోజే మహిళల భద్రతపై దృష్టి**
- **సగటు మహిళగా మారి బస్టాండ్‌లో స్వయంగా నిల్చున్న సీపీ**
- **అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఉన్నతాధికారి**
- **సీపీ అని తెలియక చుట్టుముట్టిన కొందరు యువకులు, విద్యార్థులు**
- **సుమారు 40 మంది వరకు చేరి అసభ్య ప్రవర్తన చేసినట్లు సమాచారం**
- **రకరకాల ప్రశ్నలతో ఆమెను అసౌకర్యానికి గురి చేసిన ఘటన**
- **మహిళలు ఎదుర్కొనే సమస్యలను ప్రత్యక్షంగా గమనించిన సీపీ**
- **వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని నియంత్రణలోకి తీసుకున్నారు**
- **అనుచిత ప్రవర్తన చేసిన వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు**

మల్కాజ్‌గిరి వెలుతురు మే 06:

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే సుమతి అర్ధరాత్రి సమయంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. మహిళల భద్రతపై ప్రత్యక్ష అవగాహన కోసం ఆమె సగటు మహిళలా మారి బస్టాండ్‌లో స్వయంగా పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా బస్టాండ్‌లో నిల్చున్నది కమిషనర్ అన్న విషయం తెలియక కొందరు యువకులు, విద్యార్థులు ఆమెను చుట్టుముట్టినట్లు సమాచారం. సుమారు 40 మంది వరకు చేరి రకరకాల ప్రశ్నలు అడుగుతూ అసౌకర్యానికి గురి చేసినట్టు తెలుస్తోంది.



ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసి అక్కడే ఉన్న పోలీసులు వెంటనే స్పందించారు. ఆ యువకులను అక్కడి నుంచి అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. మహిళల భద్రతపై ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే ఈ విధంగా ఫీల్డ్‌లోకి వెళ్లినట్లు పోలీస్ వర్గాలు చెబుతున్నాయి.

## గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సదానంద గౌడ్




హైదరాబాద్ వెలుతురు మే 06:

బుధవారం రోజున కాచిగూడ లోని ఎస్టియు టీఎస్ భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్ ఈనెల 10వ తేదీన శ్రీ త్యాగరాయ గాన సభలో జరిగే వాల్ పోస్టర్ ఆవిష్కరించినఈ జుట్టు గజేందర్, కే కృష్ణుడు,పెబ్బేటి మల్లికార్జున్,రాఘవేంద్ర, రాజేష్ నిర్వాహకులు బడేసాబ్

## సిరిపురం గ్రామంలో చేనేత కార్మికుల కొరకై హెల్త్ క్యాంప్

రామన్నపేట వెలుతురు న్యూస్ 06:

గ్రామం సిరిపురం చేనేత సహకార సంఘం భవనము నందు (వీవర్స్) చేనేత కార్మికుల కొరకు హెల్త్ క్యాంప్ గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి సిరిపురం , మరియు ఈడెన్ రాధా, శ్రీనివాస్ చే ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడు దొడ్ల అనుషా రమేష్, సొసైటీ డైరెక్టర్ గుండు రాజు, సంగిశెట్టి వెంకటమ్మ, కార్యవర్గ సభ్యుడు రాపోలు రమేష్, వార్డు మెంబర్ కృష్ణమాచారి, పున్న వెంకటేశం, గ్రామ పెద్దలు పున్న వెంకటేశం, మిర్యాల భాస్కర్,

డాక్టర్లు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ విజయ్, ఎముకల వైద్యులు డాక్టర్ రవి కంటి వైద్యులు డాక్టర్ సోనాలి భరద్వాజ్,



చౌటుప్పల్ డిప్యూటీ డి ఎం & హెచ్ ఓ డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, అప్తాలామి క్ ఆఫీసర్స్ డి. పద్మ, గాయత్రి, మునిపంపుల పి హెచ్ సి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు. ఈ క్యాంపు లో మొత్తం 111 మంది కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిని చేయడం జరిగినది.63 మంది పురుషులు ,48 మంది మహిళలు పాల్గొన్నారు 14 మంది ని జిల్లా అస్పత్రికి రేఫర్ చేయడం జరిగినది

# "హైదరాబాద్‌లో ప్రధాని పర్యటన : భద్రతపై ఉన్నతస్థాయి సమీక్ష"



హైదరాబాద్ వెలుతురు మే 06:

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం (మే 10)న హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పై సీఎస్ రామకృష్ణారావు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా హైదరాబాద్ లోని ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణలు, ఆంక్షలు అమలు చేయడంతో పాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

పోలీస్, ట్రాఫిక్, ఇంటెలిజెన్స్, జీహెచ్ఎంసీ తో పాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సూచించారు. ప్రధాని భద్రతకు సంబంధించిన 'బ్లూ బుక్' మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, పర్యటన వివరాలను గోప్యంగా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు.

హెచ్ఐసీసీలో జరగనున్న సమావేశ హాలును అధికారులు సందర్శించారు. ఈ సమీక్ష సమావేశంలో డీజీపీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జనగణనలో కులగణనా చెయ్యకపోతే కేంద్ర ప్రభుత్వం మాట తప్పినట్టే : విక్రమ్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు మే 06:

ఉత్తరప్రదేశ్ పౌర భద్రత శాఖ మంత్రివర్యులు ధర్మవీర్ ప్రజాపతి గారిని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ మర్యాదపూర్వకంగా బేగంపేట టూరిజం ప్లాజాలో భేటీ అయ్యారు

ఈ సందర్భంగా, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన (Census)లో బీసీ (Backward Classes) కుటుంబాలను ఖచ్చితంగా లెక్కించాలని, ఆ దిశగా గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి అధికారికంగా లేఖ రాయాల్సిందిగా విక్రమ్ గౌడ్ గారు మంత్రివర్యులను కోరారు.



విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో బీసీ వర్గాలకు సంబంధించిన స్పష్టమైన గణాంకాలు లేకపోవడం వల్ల వారికి అందాల్సిన హక్కులు, అవకాశాలు మరియు సంక్షేమ పథకాలు సరైన విధంగా అమలుకావడం లేదని తెలిపారు. బీసీ లెక్కలు లేకుండా సమానత్వం సాధ్యం కాదని, ఇది సామాజిక న్యాయం సాధనలో కీలక అంశమని ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా బీసీ జనగణన ద్వారా విద్య మరియు ఉపాధి రంగాలలో సముచిత ప్రాతినిధ్యం కల్పించవచ్చు

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థవంతంగా చేయవచ్చు

సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించవచ్చు


అలాగే దేశంలో సుమారు 60 శాతం ఉన్న బీసీ జనాభాకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు దక్కడం లేదని, స్థానిక సంస్థలు మరియు రాజకీయ రంగాల్లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడానికి ప్రధాన కారణం బీసీ జనగణన లేకపోవడమేనని ఆయన వివరించారు

ఈ విషయంపై స్పందించిన మంత్రివర్యులు ధర్మవీర్ ప్రజాపతి గారు, బీసీ జనగణన డిమాండ్ న్యాయసమ్మతమని పేర్కొంటూ, ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తక్షణమే లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గారితో కూడా ఈ విషయంపై చర్చించి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి వివరించనున్నట్లు తెలిపారు.

బీసీ సంక్షేమం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా కొనసాగుతుందని, ఈ అంశంపై సానుకూల చర్యలు తీసుకుంటామని మంత్రివర్యులు స్పష్టం చేశారు

కార్యక్రమంలో బిసి యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావులకోల్ నరేష్ ప్రజాపతి, వాస్తవిక్ ఫౌండేషన్ చైర్మన్ నరేష్, గౌతమ్, మహేష్, అర్జున్, సురేష్, వేలాద్రి, విష్ణు తదితర నాయకులు ఉన్నారు

# ఇట్టేబోయిన శృతిజ్ఞ, సిరిచందనలను ఆశీర్వదించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ వెలుతురు మే 06:

ఇట్టేబోయిన రమేష్,విశాలాక్షి దంపతుల పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం పట్టణంలోని రామచంద్రగూడెం లో గల యస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్, మాధవి దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకు సాధించిన వారికి నగదు ప్రోత్సాహం

- **ఎర్ర రాజకుమార్ కానిస్టేబుల్**

రామన్నపేట వెలుతురు న్యూస్ మే 06:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్మాయిగూడెంలో ప్రథమ ర్యాంక్ సాధించిన బాతుకమల్లేశం తండ్రి బాతుక మారయ్య మరియు ద్వితీయ ర్యాంక్ సాధించిన ఎర్ర జ్యోతి బస్ తండ్రి కాటమయ్య కు నగదు ప్రోత్సాహక బహుమతిని అందించిన ఎర్ర రాజకుమార్ తండ్రి ఎర్ర మహాలింగం కానిస్టేబుల్ కొమ్మాయిగూడెం వీరు తన ప్రథమ జీతం నుండి ఏదైనా సత్కార్యం చేయాలని సదుద్దేశంతో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు



ప్రోత్సాహం అందజేయడం జరిగింది. వారికి మా పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం మురళీధర్ ఉపాధ్యాయులు సఫియా బేగం, కోట విజయ వెంకన్న. ఏఐపిసి చైర్మన్ చీమలపాటి కృష్ణవేణి. వార్డ్ మెంబర్ అంబాల అశోక్, సురేఖ, ఐలాపురం రమేష్, ఎర్ర కాటమయ్య మరియు బాదుక మారయ్య పాల్గొనడం జరిగింది.

## మల్లం ముత్తమ్మ మృతదేహానికి నివాళులర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్



రామన్నపేట వెలుతురు న్యూస్ మే 06:

గ్రామం ఇంద్రపాలనగరం మల్లం ముత్తమ్మ మృతు దేహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ కాటపెల్లి సిద్ధమ్మ యాదయ్య మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ కార్యదర్శి రవ్వ నర్సింహా, సింగణబోయిన జంగయ్య యాదవ్ మాజీ ఉపసర్పంచ్ మల్లం వెంకటేష్, మల్లం శ్రీరాములు, కాటపెల్లి మహేష్, గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద నిలువు దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **రైతుల కష్టాన్ని దోచుకుంటుంది రేవంత్ రెడ్డి సర్కార్**

**కరీంనగర్ మే 06(వెలుతురు న్యూస్):**



బిజెపి కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్దంపూర్ రాజీవ్ రహదారిపై రైతులతో కలిసి బిజెపి నాయకులురాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వము రైతులు అరుకాలం పండించిన ధాన్యానికి కోర్రిలు పెడుతూ ఒక కింటాకు 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ అది చాలాదు అన్నట్లు ఏ గ్రేడ్ వడ్లకు కూడా కామన్ గ్రేడ్ కింద విలువ కట్టి ఇవ్వడం వల్ల ఇటు రైతు ఒక ఎకరాకి ఐదు కిలోల తో పాటు కామన్ గ్రేడ్ వల్ల క్వింటాల్కి ₹2000 నష్టాన్ని ఎదుర్కొంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరైన రవాణా సదుపాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతుల ను దోచుకోవడానికి సిద్ధమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వము రైతు ప్రభుత్వం అంటూ రైతుకే పంగనామం పెట్టే కార్యక్రమాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తరుగు పేరు మీద చేస్తున్న దోపిడిని ఆపాలని లేదంటే బిజెపి పార్టీ తరఫున కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులను అడ్డుకుంటామంటూ హెచ్చరించారు మండల అధ్యక్షులు మడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారం రాక ముందు రైతులు రాజులు చేస్తామని , నేడు రైతులను నిలువు దోపిడి చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వము రైతు భరోసా పై మాట మార్చిందని , భరోసా మొత్తాన్ని కుదించిందని , మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టిందని, , కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి మేలు చేయ లేదని , నేడు రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రస్తుతం రైతులను తాలుతరుగు పేరుతో ఏ గ్రేడ్ కు ఇవ్వవలసిన ధరను కామన్ గ్రేడ్ కింద లెక్క పెట్టి ధర నిర్ణయించి రైతులను నిలువు దోపిడీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ పద్ధతులను మార్చుకుని రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని బీజేపీ మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు,బండి మల్లయ్య యాదవ్, ఉపసర్పంచ్ లు కూకట్ల రమేష్, గాండ్ల గోపాల్, మ్యాకల రాజు, కార్పొరేటర్ రవీందర్, మండల నాయకులు, శివరామకృష్ణ, ఆంజన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సునీల్ యాదవ్, శ్రీధర్, అనిల్ యాదవ్, వార్డు మెంబర్లు శంకరయ్య,దుర్గాదాస్, సతీష్,బలరాం గౌడ్, శ్రీనివాస్,సంజీవ్, సంపత్, MDఅఫ్రోజ్, రాజు, శ్రీనివాస్, సతీష్, చంద్రశేఖర్,సంతోష్ రెడ్డి, మనోజ్, నగేష్, శ్రీనివాస్ గౌడ్, రవి,సచిన్, సంజయ్, అజయ్,ప్రశాంత్, మండల రైతులు అనంతరెడ్డి రాములు తిరుమలరెడ్డి మురళి సంపత్ భగవాన్ రెడ్డి ఎల్లయ్య రాజేందర్ రెడ్డి శ్రీనివాసు, రవీందర్ రెడ్డి, విరమళ్ళ రెడ్డి, కొమురయ్య, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# పదవీకాలం ముగిసిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం

**నార్కట్ పల్లి, మే 6,(వెలుతురు న్యూస్ ):**





నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు పల్లె విజయ్, చింత స్వాతి శివమూర్తి పదవీకాలం నేటితో ముగియనున్న సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, మంత్రి కేటీఆర్ సమర్థ నాయకత్వంలో నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో చైర్మన్, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగే పార్టీగా నిలిచిందని పేర్కొంటూ, నకిరేకల్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో చైర్మన్, కౌన్సిలర్ల కృషి విశేషమని కొనియాడారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇస్తూ, వాటి పరిష్కారంలో ముందుండి పనిచేశారని ప్రశంసించారు. ప్రభుత్వం అందించిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ వార్డుల వారీగా అభివృద్ధి జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, పారదర్శక పరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని తెలిపారు. ప్రజలకు చేసిన సేవ ఎప్పటికీ నిలిచిపోతుందని, మంచి పనులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తల సమన్వయం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని, భవిష్యత్తులో కూడా ప్రజల కోసం అందుబాటులో ఉండాలని సూచించారు.

# హామీల అమలులో విఫలం అవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**మోత్కూర్, మే 6,(వెలుతురు న్యూస్ ):**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు ప్రజలు పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం రోజున మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో మేడే వారోత్సవాలలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.....దేశంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్పొరేట్లకు ఆస్తులు సమకూర్చేందుకే పనిచేస్తున్నాయని, నేడు దేశంలో విద్యా, వైద్యం, ఉద్యోగం వ్యాపారం అయ్యాయని సంపన్నులకే తప్ప, సామాన్య ప్రజలకు దక్కని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించారు. నాడు ప్రభుత్వరంగ సంస్థలన్ని ప్రభుత్వ అధీనంలో ఉండగా, నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి అప్పచెప్తూ, సహజ వనరులతో సహా ప్రజా ధనాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అనే హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజలను దగా చేస్తుందని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, ప్రజలను మోసం చేస్తున్న పాలకులపై పోరాటలకు ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, దడిపల్లి ప్రభాకర్, రాచకొండ కనకయ్య, బండి రవి, దొండ నాగరాజు, అన్నవరం నారాయణ, బండి రాజు, దొండ యాదయ్య, దామేర అంజయ్య, చిరుమర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు నిధులను అడ్డుకుంటున్న దళిత ద్రోహి మందుల సామెల్

- **ఓయూ విద్యార్థి నాయకులు డా., బుషిపాక గణేష్**

**మోత్కూర్ వెలుతురు మే 06**





:గత ప్రభుత్వం విడుదల చేసిన దళిత బంధు నిధులను అడ్డుకుంటూ దళిత ద్రోహిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మిగిలిపోతారని ఓయూ విద్యార్థి నాయకుడు డా., బుషిపాక గణేష్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. గత ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టి మొదటి విడత విజయవంతంగా రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని అమలు చేసింది. 2023లో రెండో విడత లో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించి 254 మంది లబ్ధిదారుల అకౌంట్ లో 3లక్షల రూపాయలు జమ చేసింది. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో 3 లక్షల రూపాయలను జమ చేసిన బ్యాంక్ ఖాతాలను ఫ్రిజ్ చేయడంతో అంతటితో పథకం ఆగిపోయింది. యూనిట్లు మంజూరయిన వారికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని 2025 లో రాష్ట్ర కార్పొరేషన్ ఎండి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అమలుకు చర్యలు తీసుకున్నారు కానీ కేవలం యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు.మరీ ముఖ్యంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గం లోని అడ్డగూడూరు,మోత్కూరు మండలాల యొక్క 254 దళిత కుటుంబాల లబ్ధి దారులకు మాత్రం నిధులు విడుదల కాకుండా అడ్డుకుంటున్నారు ఒక దళిత ఎమ్మెల్యే దళితుల పొట్టను కొడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసాడు.ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని గ్రౌండింగ్ పూర్తి చేసి నిధులు విడుదల అయ్యేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షం లో 254 కుటుంబాలకు సంబంధించి వారి పిల్లలతో సహా రాష్ట్ర సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. వీరి వెంట దళిత బంధు లబ్దిదారులు కూరెల్ల రమేష్, బండి వెంకటేష్ దాసరి నరేష్ బుశిపాక శ్రీకాంత్ , ఆనంద్, నాగరాజు ఆనందం తదితరులు ఉన్నారు.

# మహిళా కాంగ్రెస్ యాదగిరిగుట్ట మండల నూతన అధ్యక్షులుగా కాళ్లే లత నర్సింహులు

- **కాళ్ళే లత నర్సింహులకు నియామక పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ**

**యాదగిరిగుట్ట వెలుతురు మే 06:**



మహిళ కాంగ్రెస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలుగా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన కాళ్ళే లత నర్సింలు నియమితులయ్యారు ఈ మేరకు ఆమెకు బుధవారం నియామక పత్రాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , మహిళా కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళ్ళే లతా నర్సింలును యాదగిరిగుట్ట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ వైపుకు ఆకర్షితులు అయ్యేందుకు ఆమె కృషి చేయాలని అన్నారు. మహిళలే పార్టీకి కీలకమని వారికి అన్ని రంగాలలో పార్టీ తరపున తగిన ప్రాధాన్యం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన కాళ్ళే లత నరసింహులు పార్టీ కోసం ఎంతగానో కష్టపడుతున్నారని అన్నారు. వారి శ్రమను గుర్తించి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించామని అన్నారు. పార్టీ బలోపేతానికి వారు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా యాదగిరిగుట్ట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా నియమితులైన కాళ్లే లతా నర్సింహులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీర్ల శంకర్ యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని యాదగిరిగుట్ట మండలంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని ఆమె అన్నారు . ఈ సందర్భంగా ఆమెకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ల చేతుల మీదుగా యాదగిరిగుట్ట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినట్లుగా నియామక పత్రాన్ని కాళ్లే లతా నర్సింహులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాళ్లె నరసింహులు, సీసా మనోహర్ గౌడ్ , గుజ్జ బలరాం, సీస నగేష్, అరిగేసిద్ధులు , గుర్రం స్వామి, జోగు ఐలయ్య, జాగిల్లాపురం లక్ష్మయ్య, కావలి సత్యనారాయణ, మారయ్య, కసావు కృష్ణ, జహంగీర్ , మహిళా కాంగ్రెస్ నాయకులు జోగు అలివేల , కాళ్ళే లలిత , గుజ్జ శ్రీవల్లి, గుండ్లపల్లి సునీత, అరిగే సంతోష, జోగు రజిత, రేగు మానస , అరుణ, గుర్రం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ ఏజెన్సీ కంపెనీ తరపున అన్నదానం



**నార్కెట్పల్లి వెలుతురు మే 06:**
నార్కెట్ పల్లిలో శ్రీ బాలాజీ ఏజెన్సీ కంపెనీ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ ప్రతినిధులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది నిరుపేదలు, నిస్సహాయులు, బాటసారులకు "మనం" స్వచ్ఛంద సంస్థలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంపై సంస్థ భాగస్వాములు మాట్లాడుతూ, సంస్థ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మండు టెండల్లో రోడ్లపై ఎన్నోమంది నిస్సహాయులు ఉన్నారని, వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మన ఇంట్లో జరిగే చిన్న సంతోషకర సందర్భాల్లో కూడా కనీసం 10 మంది పేదల ఆకలిని తీర్చే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సంస్థ భాగస్వాములు పర్నె శ్రీనివాస్ రెడ్డి, యానాల పద్మ రెడ్డి, కొండేటి శ్రీనివాస్ రెడ్డి (SPR), మేడి భద్రయ్య, పర్నె శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాపలా లేని పందులు మేకలను కట్టడి చేయండి

**వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య**

**మోత్కూర్ , మే 5 వెలుతురు న్యూస్:**



మున్సిపాలిటీ పరిధిలో వీధుల వెంట కాపలా లేకుండా తిరిగే పందులు మేకలను కట్టడి చేయాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ పందులు మేకలు పెంపకం యజమానులు కాపలా లేకుండా రోడ్లపైకి,గృహాల సమూహాంలకు,వ్యవసాయ క్షేత్రంలో తిరగడం వల్ల ఇంటి ఆవరణలో పెంచుకున్న మొక్కలు వ్యవసాయ క్షేత్రంలో పంటలు తినడం, కళ్లాల్లలో ఆరబోసిన ధాన్యం తినడం వలన వ్యవసాయదారులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని అన్నారు. పెంపకం యజమానుల దృష్టికి పలుమార్లు తీసుకుపోయినప్పటికీ ఫలితము లేకుండా పోవడం వలన కమిషనర్ గారి దృష్టికి తీసుకపోగా వారంలో రోజుల్లో వాటి యజమానులను పిలిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఇంద్రల బిక్షం. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు లేక ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన





**గుండాల , మే 06 వెలుతురు న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సీతారాంపురం, మరిపడిగా గ్రామాలలో బుధవారం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. పంట నమోదు జరగక పోవడంతో తమ ధాన్యం కొనుగోలు విషయంలో అనిశ్చితి నెలకొనిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వ్యవసాయ శాఖ ఎడి శ్రీనివాస్ గౌడ్ సంబంధిత గ్రామాలను సందర్శించి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంట నమోదు సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి రైతు తన భూమి పాసుబుక్, ఆధార్ కార్డు వంటి అవసరమైన పత్రాలతో సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నందున రైతులు తమ ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి సూరజ్ కుమార్, మరిపడిగా గ్రామ సర్పంచ్ గూడపు కుమార్, గ్రామ రైతులు వెల్లంకి సోమ నరసింహారెడ్డి, కాలి వెంకన్న, కూరెళ్ళ స్వామి, తాళ్లపల్లి లక్ష్మీనారాయణ, సెంటర్ ఇన్చార్జి బూడిద సోమయ్య, సీతారాంపురం బి బి కే హైమావతి, సంఘ బంధ అధ్యక్షురాలు మొగిలిపాక ఐల్లమ్మ, మాదిరెడ్డి లక్ష్మారెడ్డి, నోముల నరసయ్య, కొమ్మూరి మధు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ గా ఇమ్మడి రాంరెడ్డి బాధ్యతల స్వీకరణ

**యాదగిరిగుట్ట , మే 06 వెలుతురు న్యూస్:**



యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ గా ఇమ్మడి రాంరెడ్డి బుధవారం యాదగిరిగుట్ట పిఎసిఎస్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం పిఎసిఎస్ పాలకవర్గాలకు నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ప్రయత్నించగా తామంతా కోర్టుకు వెళ్లామని, గౌరవ హైకోర్టు వారు తమకు అనుకూలంగా తీర్పునిచ్చారని అన్నారు. పి ఏ సి ఎస్ లకు తిరిగి ఎప్పటిలాగే ఎన్నికలు జరిగే వరకు తమనే బాధ్యతలు చేపట్టాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని అన్నారు . ప్రభుత్వం ఇప్పటికైనా పిఎసిఎస్ లకు ఎన్నికలు జరపాలని అన్నారు. నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ఎన్నికలు జరిపితేనే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రైతులకు సకాలంలో యూరియా, విత్తనాలు అందించేందుకు తగిన పంట పెట్టుబడి రుణాలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. రైతులకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా తిరిగి పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన ఇమ్మడి రామ్ రెడ్డికి పలువురు గ్రామాల సర్పంచులు రైతులు నాయకులు పెద్ద ఎత్తున పూలమాలలు శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బహుపేట సర్పంచ్ కౌడే మహేందర్ , కాచారం సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాతృశ్రీకి చిన్నారి కన్నీటి నివాళి... హృదయాన్ని కదిలించిన దృశ్యం

- ప్రతి రోజూ దర్శనానికి వచ్చేది... అమ్మ లేకపోవడంతో ఫోటోకు ముద్దుపెట్టి భావోద్వేగం.

**జహీరాబాద్ వెలుతురు మే 06:**




సంగారెడ్డి జిల్లాలోని బర్దిపూర్ ఆశ్రమంలో చోటు చేసుకున్న ఓ హృదయ విదారక ఘటన ప్రస్తుతం అందరినీ కంటతడి పెట్టిస్తోంది. ఆశ్రమ మాతృమూర్తి మాతృశ్రీ అనసూయ మాత ఇటీవల శివైక్యం చెందిన విషయం తెలిసిందే. ఆమెపై భక్తులకున్న ఆప్యాయత ఎంత గొప్పదో ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది.
అదే గ్రామానికి చెందిన చిన్నారి దాక్షాయిని ప్రతిరోజూ తన తండ్రితో కలిసి ఆశ్రమానికి వచ్చి అమ్మ దర్శనం చేసుకునేది. బుధవారం కూడా ఇదే విధంగా ఆశ్రమానికి వచ్చిన చిన్నారి... అక్కడ అమ్మ కనిపించకపోవడంతో కంగుతింది. అనంతరం ఆశ్రమంలో ఉన్న అమ్మ వారి ఫోటోను గమనించిన ఆమె... ఒక్కసారిగా కన్నీళ్లు పెట్టుకుంది. అమ్మపై ఉన్న అపారమైన ప్రేమను వ్యక్తపరుస్తూ చిన్నారి ఫోటోకు ముద్దుపెట్టి తన నివాళిని అర్పించింది. అక్కడ ఉన్న ఆశ్రమవాసులు ఈ దృశ్యాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. ఈ హృదయాన్ని కదిలించే సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ... మాతృశ్రీ భక్తులను, నెటిజన్లను కంటతడి పెట్టిస్తున్నాయి. చిన్నారి అమాయక ప్రేమ, భక్తి చూసిన ప్రతి ఒక్కరూ స్పందిస్తూ ఆమె భావోద్వేగానికి మద్దతు తెలుపుతున్నారు.

## భూసార నిర్వహణ, సాయిల్ హెల్త్ కార్డులపై విస్తృత అవగాహన కార్యక్రమం





- రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యత, సమతుల్య ఎరువుల వినియోగంపై శిక్షణ

**జహీరాబాద్ వెలుతురు మే 06:**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని గినియారపల్లి మరియు ఈదులపల్లి గ్రామాలలో భూసార నిర్వహణ మరియు సాయిల్ హెల్త్ కార్డులపై విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడంపై దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని అధికారులు, నిపుణులు సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష నిపుణులు ఈ. స్వామి మాట్లాడుతూ, మట్టి పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. భూమిలో ఉన్న పోషకాల స్థాయి, పిహెచ్ విలువ, ఉప్పుతనం వంటి అంశాలను ఖచ్చితంగా తెలుసుకోవడానికి భూసార పరీక్షలు కీలకమని తెలిపారు. సరైన పద్ధతిలో మట్టి నమూనాలను సేకరించడం ద్వారా మాత్రమే ప్రయోగశాలలో నిజమైన ఫలితాలు పొందవచ్చని ఆయన సూచించారు. పంటల సాగు ప్రారంభానికి ముందు భూమి ఆరోగ్యాన్ని అంచనా వేయడం అత్యంత అవసరమని, భూసార పరీక్షల ఆధారంగా రైతులు తమ భూమికి అవసరమైన ఎరువులను సరైన మోతాదులో ఉపయోగించుకోవచ్చని వివరించారు. దీంతో ఖర్చులు తగ్గడంతో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. అలాగే భూమిలో పోషక లోపాలను గుర్తించి, వాటికి అనుగుణంగా ఎరువుల వినియోగం చేయడం ద్వారా భూమి సారాన్ని దీర్ఘకాలం నిలుపుకోవచ్చని చెప్పారు. రైతులు సాయిల్ హెల్త్ కార్డులను సరిగ్గా అర్థం చేసుకునేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది. ఈ కార్డులలో పేర్కొన్న వివరాల ఆధారంగా పంటల ఎంపిక, ఎరువుల వినియోగం ఎలా ఉండాలో నిపుణులు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు పత్తి, సోయాబీన్, మక్కజొన్న, కంది, పసుపు పంటలకు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల సిఫారసులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, పిరమిల్ ఫౌండేషన్ రీసెర్చ్ ఫెలోస్ విద్యార్థినులు కీర్తి, ఫరహీన్, కరుణ మరియు గ్రామానికి చెందిన అనేక మంది రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి శిక్షణలు మరింతగా నిర్వహించాలని కోరారు.

## దేశ రాజు పల్లి ఉప మండలంలో ఘనంగా హిందూ సమ్మేళనం..కోలగని శ్రీనివాస్





**కరీంనగర్ వెలుతురు మే 06:**

రామడుగు ఖండ దేశరాజు పల్లి ఉపమండలలో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. దేశ రాజు పల్లి ఉప మండలంలోని వెదిర, కొరటపల్లి, గోలి రామయ్య పల్లి, మోతే గ్రామ ప్రజలు మహిళలు హిందూ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి నిర్వాహకుల ఆధ్వర్యంలో చేపట్టిన హోమం, సాంస్కృతిక కార్యక్రమాలు, హనుమాన్ చాలీసాపారాయణం వక్తల సందేశాలు అలరించాయి.. ఈ కార్యక్రమానికి ప్రధానవక్త హాజరైన కరినగర్ విభాగ్ సంపర్క ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు, ముఖ్య అతిథి సనక సనంద స్వామీజీ , మహిళా వక్త గుండ్లపల్లి త్రివేణిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ముందు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలోహిందూ సమ్మేళన సమితి బాధ్యులు రామకృష్ణ కలిగేటి ఎల్లన్న, సాయి, డబుల్ కార్ ప్రవీణ్, ఉప్పు రాంకిషన్, ప్రభాకర్ యాదవ్, వేముల రాజేశం, మహిళలు పురుషులు పాల్గొన్నారు.

## 10న జరిగే ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

- తిమ్మాపూర్ మండలం నుండి భారీ ఎత్తున సభకు తరలి రావాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. రాజేంద్రప్రసాద్

**కరీంనగర్ వెలుతురు మే 06:**



మూడోసారి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్ వస్తున్నారని, ఈ నేపథ్యంలో లక్షలాది మందితో ఈనెల 10న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే ప్రధాని మోదీ సభ కోసం కార్యకర్తలకు దేశానిర్దేశం చేయడానికి , జన సమీకరణ కోసం సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలనే జిల్లా పార్టీ లనే ఆలోచనతో ఉన్నదని, ఆ దిశలో నే తిమ్మాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని కోరారు.
ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారనీ, 3వ సారి ప్రధాని పగ్గాలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్న నేపథ్యంలో బీజేపీ నాయకులంతా తమ అనుచరులు, టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలని కోరారు.. ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలనీ, మండలంలోని ఆయా గ్రామాలు, వార్డులలో వాల్ రైటింగ్ రాయించాలని సూచించారు. ప్రధాని మోడీ సభ సక్సెస్ తో తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని, రాష్ట్రవ్యాప్తంగా బిజెపి గాలి వీచే అవకాశం ఉందన్నారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తేదీన హైదరాబాదులో జరిగే ప్రధాని మోడీ సభకు తిమ్మాపూర్ మండల బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లడానికి సిద్ధం కావాలన్నారు. అలాగే 12 వ తేదీన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి మండల బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ , మావురపు సంపత్ ఓ బి సి మోర్చా ఈసీ మెంబర్ ఎర్రోజు లక్ష్మణ్, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ మండల జనరల్ సెక్రెటరీ గొట్టి ముక్కుల తిరుపతిరెడ్డి, రామ్ హనుమాన్ నగర్ ఉప సర్పంచ్ అందే శేఖర్, కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తమ్మన వేణి రాజు ,శక్తి కేంద్రం ఇంచార్జ్ సంతోష్ ,సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు బూరుగు శ్రీనివాస్ రెడ్డి , బూత్ అధ్యక్షులు జాడి రాజు మాడిశెట్టి నరేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామర వెంకటేష్, గొల్లపల్లి మల్లేశం, వేల్పుల నరేష్, కర్లే వినయ్, కన్నం సాయి కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.
కల్పించామని అధికారులు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక లాభాలు పొందాలని సూచించారు.

## దేవాదాయ శాఖ మంత్రి కాదు.. దైవద్రోహ శాఖ మంత్రి!

- క్షమాపణలతో పాటు రాజీనామా డిమాండ్...
- జహీరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్...

**జహీరాబాద్ వెలుతురు మే 06:**



రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వివాదానికి దారితీశాయి. జహీరాబాద్ పట్టణ బీజేపీ అధ్యక్షులు పూల సంతోష్ ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందిస్తూ, మంత్రి ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. 'జై శ్రీరామ్' వంటి పవిత్ర నినాదాన్ని పైసలతో పోల్చడం ద్వారా కోట్లాది హిందువుల మనోభావాలపై దెబ్బతీసేలా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్ల పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణికి ఇవే ప్రత్యక్ష ఉదాహరణలని ఆరోపించారు. దేవాదాయ శాఖ వంటి పవిత్ర బాధ్యతను నిర్వహిస్తున్న మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దైవద్రోహానికి సమానమని పేర్కొన్నారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవించాల్సిన స్థానంలో ఉండి అవమానకర వ్యాఖ్యలు చేయడం అనైతికమని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మత భావాలను దెబ్బతీయడం కాంగ్రెస్ నాయకుల అసలు స్వభావమని తీవ్ర స్థాయిలో విమర్శించారు. శ్రీరాముడిని అపహాస్యం చేసిన మంత్రి పదవిలో కొనసాగడానికి నైతిక అర్హత ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. వెంటనే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## రైతు సంక్షేమమే లక్ష్యం – గిట్టుబాటు ధరలతో రైతును రాజుగా తీర్చిదిద్దాలి

- జహీరాబాద్‌లో ఘనంగా రైతు వారోత్సవాలు నిర్వహణ...
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ. సాయి చరణ్...

**జహీరాబాద్ వెలుతురు మే 06:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో రైతు వారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ. సాయి చరణ్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించే పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా మధ్యవర్తుల సమస్యలను తొలగించి, రైతులకు న్యాయమైన ధర అందేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అలాగే వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్, విలువ ఆధారిత అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు, సబ్సిడీలు, మద్దతు ధర విధానాలు రైతులకు మరింత భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతులను ఆర్థికంగా బలోపేతం చేసి "రైతే రాజు" అనే భావనను సాకారం చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు శేఖర్, మహమ్మద్ జాఫర్, అఖిల్, కిషన్, ఆంజత్, శంకర్ పాటిల్ తదితరులు, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం తరుగు కోతలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధ్యత వహించాలి.

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్

**గంగాధర వెలుతురు మే 06:**





చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 'తరుగు' పేరుతో అదనపు ధాన్యం తూకం వేస్తున్న దోపిడీకి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గంగాధర చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు బీజేపీ నాయకులు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై నిప్పులు చెరిగారు. నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే 'బి గ్రేడ్'గా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. చొప్పదండి నియోజకవర్గంలో రైతులను నిలువునా ముంచే కొత్త తరహా దోపిడీకి తెరలేపారని ఆయన ఎద్దేవా చేశారు. ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17% ఉండాల్సిన తేమ శాతం 11%కి పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 6 కిలోల ధాన్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగిపోతున్నారని ధ్వజమెత్తారు.

## శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా హిందూ సమ్మేళనం...

- సమ్మేళనంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ వెలుతురు మే 06:**

కరీంనగర్ పట్టణం (చైతన్యపురి బస్తి )హిందూ సమ్మేళనం శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణ ఆవరణలో ఘనంగా జరిగింది. హిందూ సమ్మేళనానికి ప్రధాన వక్త గా హాజరైన ఆర్ఎస్ఎస్ ప్రాంత బౌద్ధిక్ ప్రముక్ జయదేవ్ జి మాట్లాడుతూ హిందూ సమాజం కులాలుగా విడిపోకుండా ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. హిందూ ఐక్యతే హిందూ సమాజానికి, ప్రజానీకానికి వెయ్యి ఏనుగుల బలమన్నారు. సనాతన ధర్మాన్ని, సంస్కృతి ,సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్వధర్మం పట్ల అంకితభావం , సేవా గుణం పెంపొందించడం మే లక్ష్యంగా హిందూ సమ్మేళనాల నిర్వహణ జరుగుతుందన్నారు. వందేళ్ళ ఆర్ఎస్ఎస్ ప్రయాణం పూర్తిగా దేశ హితం, సంస్కృతి సాంప్రదాయాల, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా కొనసాగిందన్నారు. ప్రస్తుతం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ విషయాలతో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి హిందూ సమ్మేళన సమితి బాధ్యులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధురాలి హత్య కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు



**నార్కట్ పల్లి వెలుతురు మే 06**: నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన రెబ్బ జానకమ్మ (72) హత్య కేసులో అదే గ్రామానికి చెందిన కొలను కార్తిక్ (24) ను పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు సంవత్సరం నర క్రితం జరిగిన ఈ ఘటనలో, 1.18 లక్షల రూపాయల అప్పు విషయంలో వచ్చిన వివాదమే హత్యకు కారణమని పోలీసులు తెలిపారు. 2024 ఆగస్టు 2వ తేదీ రాత్రి నిందితుడు ఇంట్లోకి చొరబడి జానకమ్మను హత్య చేసి, ఆమె వద్ద ఉన్న బంగారు నగలను దొంగిలించి హోండా లివో బైక్‌పై పరారైనట్లు విచారణలో వెల్లడైంది. ఆ రోజు నుండి పరారీలో ఉన్న కార్తిక్ గ్రామానికి వస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారంతో నార్కట్‌పల్లి పోలీసులు అతడిని పట్టుకున్నారు. నేరంలో ఉపయోగించిన బైక్‌ను సీజ్ చేసి, నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి తెలిపారు. ఈ కేసును ఛేదించిన నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, ఎస్ఐ విష్ణు మరియు వారి బృందాన్ని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్ కె. చాంద్

- **తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 06:**



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన అయిలపురం స్కైలాబ్ కుమార్తె వివాహ వేడుకలు స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కె. చాంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి, వరికల్ గోపాల్
మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్ సాబ్ మాజీ మండల ఉపాధ్యక్షులు మద్దె గల్ల నరసింహ ఉద్యమ నాయకులు మురళి, కైరంకొండ సంతోష్ , దండిగా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- **సమాచార హక్కు కమిషనర్ అయోధ్యరెడ్డి.**

**మోత్కూరు, మే 6:(వెలుతురు న్యూస్):**



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తను ఒక జర్నలిస్టుగా స్పందిస్తానని, పరిష్కారం కోసం కృషి చేస్తానని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి అన్నారు. తొలిసారిగా సమాచార హక్కు చట్టం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం మోత్కూరు పట్టణానికి వ్యక్తిగత కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన ఆయనకు స్థానిక విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెలిమినేటి జాహంగీర్, సీనియర్ జర్నలిస్టులు ఎస్.ఎన్. చారి, కాగితాల నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దబ్బేటి సోంబాబు, మండల అధ్యక్షుడు ఆకవరం శ్రీనివాసులు, కార్యదర్శి మాశెట్టి వెంకన్నతో పాటు స్థానిక జర్నలిస్టులు చేపూరి అనిల్, గుండు ప్రసాద్, ఎం.డి. షాకీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కూరెళ్ళ విష్ణు, దాసగాని చంద్రయ్య, చింతల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంగ్లీ ప్రతి సారి తప్పించుకుంటోంది





- **న్యాయవాది సుబ్బారావు ఆరోపణలు**
- **గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండలో కేసులున్నాయన్న వాదన**
- **బాధితులకు డబ్బు చెల్లిస్తే కేసులు వెనక్కి తీసుకుంటామన్న వ్యాఖ్య**
- **డీజీపీని కలిసిన న్యాయవాది బృందం**
- **సీఎంను కూడా కలవనున్నట్లు వెల్లడి**
- **కోట్ల రూపాయల మోసం జరిగిందన్న ఆరోపణలు**
- **పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు – పరస్పర ఆరోపణలు**
- **మంగ్లీపై కేసులు నమోదు చేసిన పోలీసులు**
- **సుబ్బారావుపై దుష్ప్రచారం ఆరోపించిన మంగ్లీ**
- **ముదురుతున్న మైక్రోఫైనాన్స్ వివాదం**

**హైదరాబాద్ వెలుతురు మే 06:**

మైక్రోఫైనాన్స్ పథకాల పేరుతో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వివాదం మరింత ముదురుతోంది. ఈ కేసులో గాయని మంగ్లి ప్రతిసారి తప్పించుకుంటున్నారని సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారావు ఆరోపించారు. ఈ వ్యవహారంలో మంగ్లీతో పాటు ఆమె సోదరుడు శివపై పలు ప్రాంతాల్లో కేసులు నమోదై ఉన్నాయని ఆయన తెలిపారు. గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండ వంటి ప్రాంతాల్లో ఈ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి మంగ్లీ, ఆమె సోదరుడు ప్రజలకు సమాధానం చెప్పాలని న్యాయవాది సుబ్బారావు డిమాండ్ చేశారు. బాధితులకు డబ్బు తిరిగి చెల్లిస్తే కేసులను వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. మోసపోయిన వారి తరపున తాము న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మైక్రోఫైనాన్స్ కేసు విషయంలో ఇప్పటికే రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ను కలిసినట్లు సుబ్బారావు తెలిపారు. కేసులో తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలసి సమస్యను వివరిస్తామని వెల్లడించారు. ఇక ఈ కేసుకు సంబంధించిన ఆరోపణలపై బాధితుల తరపున హిమకాంత్‌రెడ్డి తదితరులు ముందుకు వచ్చారు. మైక్రోఫైనాన్స్ పథకాల పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి, మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది కోట్ల రూపాయల మేర మోసం చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఆరోపణలపై స్పందన తెలుసుకునేందుకు మంగ్లీని సంప్రదించగా, తనపై బెదిరింపులకు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో సుబ్బారావు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంగ్లీ, ఆమె సోదరుడు శివతో పాటు మరో ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. మరోవైపు మంగ్లీ కూడా అదే పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాది సుబ్బారావుపై ఫిర్యాదు చేశారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని మంగ్లీ పేర్కొన్నారు. ఈ కేసులో ఇరుపక్షాల మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు కొనసాగుతున్నాయి. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. కేసులో నిజానిజాలు వెలుగులోకి వచ్చే వరకు వివాదం కొనసాగనున్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా మైక్రోఫైనాన్స్ వ్యవహారం చుట్టూ నెలకొన్న ఈ వివాదం మరింత తీవ్రంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బాధితులకు న్యాయం జరగాలని ఒకవైపు డిమాండ్లు పెరుగుతుండగా, మరోవైపు ఆరోపణలను మంగ్లీ ఖండించడం ఈ కేసుకు మరింత ప్రాధాన్యం తెచ్చిపెడుతోంది.

# అమరావతి శ్రీవారి ఆలయాభివృద్ధికి రూ.36.9 కోట్ల



- **తితిదే పాలక మండలి కీలక నిర్ణయాలు**
- **82 అంశాలపై చర్చ, అభివృద్ధి పనులకు భారీగా నిధుల మంజూరు**
- **ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తితిదే పాలక మండలి సమావేశం**
- **తిరుమలలో మొత్తం 82 అంశాలపై సమగ్రంగా చర్చించిన కమిటీ**
- **ఆళ్వార్ కూడలి నుంచి బాలగంగమ్మ కూడలి వరకు శౌచాలయాల నిర్మాణం**
- **ఇందుకు రూ.4.54 కోట్ల నిధులు మంజూరు చేసిన పాలక మండలి**
- **ఆలయ మాడ వీధులు, రహదారులకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు**
- **గోగర్భం డ్యామ్–ఫిల్టర్ హౌస్ మధ్య పైపు లైన్లకు రూ.6 కోట్లు**
- **పట్టు వస్త్రాల కొనుగోలుకు రూ.44.2 కోట్ల వ్యయం ఆమోదం**
- **ఆప్కో, తమిళనాడు కో ఆప్‌టెక్స్ సంస్థల నుంచి కొనుగోలు నిర్ణయం**
- **కోయంబత్తూరులో 19.49 ఎకరాల భూమి స్వాధీనం చేసుకునే నిర్ణయం**

తిరుపతి వెలుతురు మే 06:

తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలక మండలి సమావేశం బుధవారం ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 82 అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భక్తులకు సౌకర్యాలు పెంచడం, ఆలయ పరిసరాల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణపై ప్రధానంగా దృష్టి సారించారు.
తిరుమలలోని ఆళ్వార్ కూడలి నుంచి బాలగంగమ్మ కూడలి వరకు కొత్త శౌచాలయాల నిర్మాణానికి పాలక మండలి ఆమోదం తెలిపింది. ఈ పనుల కోసం రూ.4.54 కోట్ల నిధులను మంజూరు చేశారు. భక్తుల రద్దీ ప్రాంతాల్లో పరిశుభ్రత, సౌకర్యాల పెంపు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఆలయ మాడ వీధులు, ప్రధాన రహదారులు, కూడళ్లకు భక్తులు మరియు దాతల గుర్తుగా 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఈ చర్యతో దాతల సేవలను గుర్తించడంతో పాటు తిరుమల ఆధ్యాత్మిక వాతావరణానికి మరింత విలువ పెరుగుతుందని భావిస్తున్నారు. తిరుమలలో నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కూడా సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. గోగర్భం డ్యామ్ నుంచి ఫిల్టర్ హౌస్ వరకు పైపు లైన్ల నిర్మాణానికి రూ.6 కోట్ల నిధులు మంజూరు చేశారు. భక్తులకు నిరంతర నీటి సరఫరా అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. పట్టు వస్త్రాల కొనుగోలు విషయంలో కూడా పాలక మండలి పెద్ద నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్‌టెక్స్ సంస్థల నుంచి పట్టు వస్త్రాలు కొనుగోలు చేయడానికి రూ.44.2 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపింది. శ్రీవారి సేవా కార్యక్రమాలు, ఉత్సవాల కోసం అవసరమైన వస్త్రాల సరఫరా ఈ సంస్థల ద్వారా జరగనుంది. తమిళనాడులోని కోయంబత్తూరులో జీస్క్వేర్ సంస్థ తితిదే పేరిట రిజిస్టర్ చేసిన 19.49 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు కూడా పాలక మండలి అంగీకారం తెలిపింది. ఈ భూమి వ్యవహారంపై అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధి పనులకూ భారీ నిధులు కేటాయించారు. కొత్త మండపాల నిర్మాణానికి రూ.36.9 కోట్ల నిధులను మంజూరు చేయనున్నారు. ఆలయ నిర్మాణాలు, భక్తుల సౌకర్యాలు పెంచే దిశగా ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. మొత్తం సమావేశంలో భక్తుల సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టిసారించినట్లు పాలక మండలి పేర్కొంది. తిరుమల ఆధ్యాత్మిక కేంద్రాన్ని మరింత ఆధునికంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు.

# అంతర్జాతీయ రైఫిల్ షూటింగ్ వేదికపై తెలంగాణ సత్తా చాటిన మోర్ నాథనియల్






- **స్వర్ణ పతకంతో చరిత్ర సృష్టించిన మోర్ నాథనియల్**

**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 6:**

అంతర్జాతీయ షూటింగ్ వేదికపై తెలంగాణ క్రీడా సత్తాను మరోసారి ప్రపంచానికి చాటుతూ మోర్ నాథనియల్ థాయిలాండ్‌లో నిర్వహించిన మూడో అంతర్జాతీయ 10 మీటర్ల రైఫిల్, పిస్టల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026లో స్వర్ణ పతకం సాధించాడు. ఈ పోటీలు మే 5న నిర్వహించబడ్డాయి. ఇండియా వర్సెస్ థాయిలాండ్ మధ్య జరిగిన అంతర్జాతీయ పోటీల్లో తెలంగాణకు చెందిన మోర్ నాథనియల్ అత్యధిక స్కోరు సాధించి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకున్నాడు. తెలంగాణ ఎయిర్ గన్ అసోసియేషన్ తరపున పోటీలో పాల్గొన్న మోర్ నాథనియల్‌కు కోచ్‌గా, మార్గదర్శకురాలిగా వ్యవహరించిన రాష్ట్ర కార్యదర్శి డా. పి. భువనేశ్వరి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో తెలంగాణ, థాయిలాండ్, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్ రాష్ట్రాల నుంచి వివిధ వయస్సు వర్గాలకు చెందిన షూటర్లు పాల్గొన్నారు. కఠిన పోటీల మధ్య కూడా మోర్ నాథనియల్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చాడు. మోర్ నాథనియల్ విజయంపై తెలంగాణ ఎయిర్ గన్ అసోసియేషన్‌తో పాటు కోచ్‌లు శైలేంద్ర, సంతోష్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కేటీఆర్ మీరిచ్చిన హామీల మాటేంటి?




**హైదరాబాద్ వెలుతురు మే 06:**
పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటీఆర్ వ్యాఖ్యలు, బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేస్తూ ఘాటు వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. కేటీఆర్ నాయకత్వాన్ని "దొంగల బ్యాచ్"గా అభివర్ణిస్తూ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి ఘటనలను ప్రస్తావించారు. పాస్‌పోర్ట్ కుంభకోణం నుంచి భూముల కుంభకోణాల వరకు బీఆర్ఎస్ నేతల పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో కేటీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు వినిపించాయని పేర్కొన్నారు.

కేటీఆర్ స్థాయిపై కూడా మహేష్ గౌడ్ ప్రశ్నలు లేవనెత్తారు. జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంటి నాయకులను విమర్శించే అర్హత కేటీఆర్‌కు లేదని అన్నారు. తమపై విమర్శలు చేయడానికి ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.

తెలంగాణ ఉద్యమ కాలాన్ని ప్రస్తావిస్తూ కేటీఆర్ పాత్రపై కూడా విమర్శలు గుప్పించారు. ఉద్యమ సమయంలో దొంగచాటుగా వచ్చి చేరి, సీనియర్ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి రాజకీయ జీవితానికి దెబ్బతీశారని ఆరోపించారు. ఉద్యమం ద్వారా వచ్చిన ప్రజా భావోద్వేగాలను తమ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ పాలనలో యువత భవిష్యత్తు దెబ్బతిన్నదని మహేష్ గౌడ్ ఆరోపించారు. యువతను మద్యానికి అలవాటు చేసి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని అన్నారు. ప్రభుత్వ విధానాలు యువతను సానుకూల దిశలో తీసుకెళ్లలేకపోయాయని పేర్కొన్నారు. కుటుంబ పాలనపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. ఒకే కుటుంబానికి చెందిన పలువురికి పదవులు కేటాయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. అధికారాన్ని ఒకే కుటుంబం చేతుల్లో కేంద్రీకరించడం వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలపై కూడా మహేష్ గౌడ్ ప్రశ్నలు లేవనెత్తారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని అన్నారు. ఆ హామీపై ఇప్పుడు బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అక్రమాలు, అవినీతి ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో జరిగిన చర్యలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని అన్నారు. సీబీఐ దర్యాప్తుకు అప్పగిస్తామని చెప్పి ఆచరణలోకి తేవడంలో ఆలస్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు.

కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆయన ప్రవర్తనపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా మరింత వివాదాస్పదంగా మారాయి. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై కూడా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఆయన పిట్టల దొరలా మారారని విమర్శించారు. రాష్ట్ర రాజకీయాల్లో పలు పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ఉధృతమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. నాయకుల మధ్య వ్యక్తిగత స్థాయికి వెళ్లే వ్యాఖ్యలు పెరుగుతుండటంతో రాజకీయ వేడి మరింత పెరుగుతోంది. రాబోయే రోజుల్లో ఈ వివాదం ఎలా మలుపు తిప్పుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# మెట్రో విస్తరణకు అనుమతివ్వండి

**(మొదటి పేజీ తరువాయి)**

ఖట్టర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి దాదాపు అరగంట పాటు చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులపై విస్తృతంగా సమీక్ష జరిగింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి మెట్రో విస్తరణ కీలకమని సీఎం పేర్కొన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం అవసరమని వివరించారు. మెట్రో నిర్వహణపై రాష్ట్ర పాత్ర ప్రస్తావన హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్న విషయాన్ని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. భవిష్యత్తు విస్తరణలో కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. మెట్రో ఫేజ్-3లో భాగంగా శంషాబాద్ విమానాశ్రయం-ఫ్యూచర్ సిటీ కారిడార్ చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు. ఇది భవిష్యత్ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

నగర ఆర్థిక అభివృద్ధికి మెట్రో ప్రాధాన్యం

మెట్రో విస్తరణ వల్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని సీఎం వివరించారు. నగర ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద బూస్ట్ ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్ర సహకారం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వేగవంతమైన అభివృద్ధికి సమన్వయం కీలకమని చెప్పారు.

**కేంద్ర సహకారంపై ఆశాభావం**

సమావేశంలో ప్రస్తావించిన ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతాయని విశ్వాసం వ్యక్తమైంది. సుమారు అరగంట పాటు జరిగిన ఈ సమావేశం సానుకూలంగా ముగిసింది. రాష్ట్ర ప్రతిపాదనలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# వెయ్యి కార్లు, 250 బస్సుల్లో జన సమీకరణ

**(మొదటి పేజీ తరువాయి)**

నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక ద్రుష్టి సారించారు. గత నాలుగు రోజులుగా కరీంనగర్ లోనే మకాం వేసి ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పార్టీ నేతలతో జన సమీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు. మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేశారు.

మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కంటెస్టెట్ కార్పొరేటర్లతోనూ మీటింగ్ లు నిర్వహించారు. జిల్లాల వారీగా మండలాల అధ్యక్షులతో, జిల్లా అధ్యక్షులతోనూ భేటీ అయ్యారు. గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల వారీగా జన సమీకరణ లక్ష్యాన్ని నిర్దేశించారు. మండలాల వారీగా జన సమీకరణపై ఇంఛార్జీలను నియమించారు. అట్లాగే మోదీ సభకు జన సమీకరణ విషయంలో రాష్ట్ర నాయకత్వం జిల్లాల వారీగా ఇంఛార్జీలుగా నియమించిన సంగతి తెలిసిందే. అందులో భాగాం కరీంనగర్ జిల్లా ఇంఛార్జీగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిరిసిల్ల జిల్లా ఇంఛార్జీగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సైతం జిల్లాల వారీగా పార్టీ నేతలతో మీటింగ్ నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని బస్సులు కావాలి? ఎన్ని కార్లు కావాలనే వివరాలను నేతల నుండి వివరాలు తీసుకున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా నేతల నుండి తీసుకున్న వివరాల ప్రకారం...కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఏకంగా వెయ్యి కార్లు, 250 బస్సులను ఏర్పాటు చేసి వేలాది మందిని మోదీ సభకు తరలించాలని నిర్ణయించారు. దీంతోపాటు మోదీ సభకు తరలివచ్చేందుకు చాలా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నేతల నుండి సమాచారం రావడంతో వారికి రవాణా, మంచి నీళ్లు, భోజన సదుపాయలు కల్పించి మోదీ సభకు తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ సభకు జన సమీకరణ విషయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచేలా జనాన్ని సమీకరించాలని సూచించారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేటి నుండి సికింద్రాబాద్ లోనే మకాం వేయనున్నారు. పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు సిటీ నుండే భారీ త్తున జనాన్ని సమీకరించడంపైనే ప్రత్యేక ద్రుష్టి సారించనున్నారు. అందులో భాగంగా సిటీ నుండి బారీగా జనాన్ని తరలించేలా ప్రణాళిక రూపొందించారు. అందులో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు ముషీరాబాద్ అసెంబ్లీ నేతలతో బర్కత్‌పురాలోని సిటీ కార్యాలయంలో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ లక్ష్మన్ సైతం హాజరుకానున్నారు. అట్లాగే సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలోని సురభి గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. అట్లాగే ఎల్లుండి పార్టీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. సాయంత్రం పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి సభకు ఆహ్వానించేలా షెడ్యూల్ రూపొందించారు. మరోవైపు సిటీలోని బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు, నాయకులంతా తమ తమ డివిజన్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి మోదీ సభకు ఆహ్వానించాలని సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం

- **పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం**
- **రైతుల్లో అయోమయం సృష్టించేలా ప్రతిపక్షాలు కుట్ర**
- **ధాన్యం కొనుగోలు, దిగుబడిపై బీఆర్ఎస్ అబద్ధాలు**
- **ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా గులాబీ పార్టీ మారలేదు**
- **తెలంగాణలో దేశంలోనే అత్యధిక స్థాయిలో ధాన్యం దిగుబడి**
- **రబీ సీజన్‌లో 67 లక్షల ఎకరాల్లో 141 లక్షల మెట్రిక్ టన్నులు**
- **90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే ప్రభుత్వ లక్ష్యం**
- **8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ**



- **రైతులకు ఇప్పటికే రూ.2,310 కోట్ల చెల్లింపులు పూర్తి చేసినట్లు మంత్రి ప్రకటన**
- **రబీ సీజన్ కొనుగోళ్ల కోసం రూ.21 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడి**
- **కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేందుకు 6,200 వాహనాల ఏర్పాటు చేసినట్లు స్పష్టం**

**హైదరాబాద్ వెలుతురు మే 06:**
రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అసత్యాలపై ఆధారపడి ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రైతుల్లో అనవసర భయాందోళనలు కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, ప్రభుత్వం రైతుల పట్ల కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి నాయకులు వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని విమర్శించిన మంత్రి, ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నుంచైనా పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయినప్పటికీ అదే విధమైన రాజకీయ ఆరోపణలు కొనసాగించడం బాధాకరమని అన్నారు. రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో సాగు జరిగి రికార్డు స్థాయి దిగుబడులు నమోదయ్యాయని మంత్రి వివరించారు. ఇప్పటికే పెద్ద ఎత్తున కొనుగోళ్లు కొనసాగుతున్నాయని, రైతులకు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ సమస్యలు లేకుండా మిల్లులకు తరలించే చర్యలు కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంపై కోర్టు మొట్టికాయలు

- **సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని హైదరాబాదు సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు**
- **కోర్టు తీర్పుపై సీతక్క హర్షం**
- **బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి చెంపపెట్టులా తీర్పు-మంత్రి సీతక్క**



**హైదరాబాద్ వెలుతురు మే 06:**
అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోళ్ల అంశంపై బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని హైదరాబాదు సిటీ సివిల్ కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంలో వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా సోషల్ మీడియా వేదికలపై ప్రచారం సాగిందని గుర్తించిన కోర్టు, సంబంధిత పోస్టులను తక్షణమే తొలగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి సీతక్క దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసు విచారణ సందర్భంగా కోర్టు టెండర్ ప్రక్రియను మొదటి దశ నుంచి చెల్లింపుల వరకు సమగ్రంగా పరిశీలించింది. ప్రభుత్వ కొనుగోలు విధానంలో పారదర్శకత, నిబంధనల అమలు, ఆర్థిక లావాదేవీల వివరాలను సూక్ష్మంగా పరిశీలించిన అనంతరం బీఆర్ఎస్ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టంగా నిర్ధారించింది.

ముఖ్యంగా రూ.30 కోట్ల అవినీతి జరిగిందన్న ఆరోపణలను కోర్టు పూర్తిగా ఖండించింది. అధికారిక రికార్డుల ప్రకారం ఒక్కో మొబైల్ ఫోన్‌ను రూ.11,650 ధరకు మొత్తం 38,130 ఫోన్లను రూ.44,42,14,500 వ్యయంతో కొనుగోలు చేసినట్లు స్పష్టమైంది. అయితే రూ.8,499 విలువైన ఫోన్‌ను రూ.14,499కు కొనుగోలు చేశారన్న బీఆర్ఎస్ ఆరోపణలు అసత్యమని కోర్టు తేల్చిచెప్పింది. అలాగే ఈ తప్పుడు ప్రచారం మంత్రి సీతక్క వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశంతోనే సాగిందని పిటిషనర్ తరఫు వాదనతో కోర్టు ఏకీభవించింది. ప్రజల్లో అపోహలు కలిగించేలా, ప్రభుత్వంపై అవిశ్వాసం పెంచేలా చేసిన ఈ ప్రచారం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌తో పాటు పార్టీ అధికారిక సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ఏప్రిల్ 10న ప్రచురించిన పోస్టులను ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల నుంచి తక్షణమే తొలగించాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో మంత్రి సీతక్క తరఫున అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ వినిపించిన వాదనలతో ఏకీభవించిన కోర్టు తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి చెంప పెట్టు కోర్టు తీర్పు మంత్రి సీతక్క అభిప్రాయం "అసత్యాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు ఎంతకాలం నిలవవు. నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి నిరూపించింది. అంగన్‌వాడీ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా పారదర్శక విధానాలను పాటించింది. ప్రజా సేవలో ఉన్న నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధం. ఇలాంటి తప్పుడు ప్రచారాలను చట్టపరంగా ఎదుర్కొనేందుకు మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. ప్రజల విశ్వాసమే మా బలం," అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# నా కాన్వాయ్ కోసం ప్రజలను ఆపుతారా?

**(మొదటి పేజీ తరువాయి)**



ఆయన అభిప్రాయపడ్డారు. ఇవాళ ఢిల్లీ పర్యటనకు బయలుదేరిన సందర్భంగా విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోవడం గమనించిన సీఎం వెంటనే స్పందించారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని, ముఖ్యంగా ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా పూర్తిగా నిలిపివేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో సమతుల్యత అవసరమని, ప్రజల ప్రయాణాలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు విభాగానికి కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. డీజీపీ సీవీ ఆనంద్ కు సీఎం నేరుగా సూచనలు ఇస్తూ, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయడం వంటి చర్యలను ఇకపై సహించబోమని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు డీజీపీ సీవీ ఆనంద్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు కమిషనర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి పదేపదే స్పందించాల్సి రావడం సమస్య తీవ్రతను సూచిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ నియంత్రణలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని డీజీపీ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పటిష్ఠం చేసేందుకు అడిషనల్ డీజీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ బ్యూరో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన విధివిధానాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణలో ఆధునిక సాంకేతికత వినియోగం, సమన్వయం, ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతమైన అమలు కీలకమని అన్నారు.

సీఎం కాన్వాయ్ ప్రయాణాల సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా, సింగిల్ లైన్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అంటే ఒక వైపు కాన్వాయ్‌కు ప్రాధాన్యం ఇస్తూనే, మరో వైపు సాధారణ వాహనాలను నియంత్రితంగా కదిలించేలా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ప్రజలకు కలిగే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. అలాగే వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి, వాటిపై స్పష్టమైన సూచనలు ఇవ్వాలని డీజీపీ ఆదేశించారు. ట్రాఫిక్ మళ్లింపులపై ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా ప్రజలు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా నగర ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. అక్కడ ట్రాఫిక్ ఒత్తిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాన్వాయ్ కదలికల సమయంలో అత్యవసర సేవలు, అంబులెన్స్‌లు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిర్వహణ చేయాలని స్పష్టం చేశారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ట్రాఫిక్ నిర్వహణలో చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశముందని, అందువల్ల ప్రతి స్థాయిలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

మొత్తంగా ప్రజల ప్రయాణాలకు అంతరాయం కలగకుండా చూసే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. సీఎం కాన్వాయ్ ప్రయాణాలు ప్రజలకు భారంగా కాకుండా, సౌకర్యంగా ఉండేలా మార్పులు తీసుకురావాలని స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. దీంతో భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు ఉపశమనం లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ఇన్‌హేలర్లపై అపోహలొద్దు!



'ఆస్థమా (ఉబ్బసం) బాధితులందరికీ ఊపిరితిత్తుల్లో వాపుప్రక్రియను తగ్గించే ఇన్‌హేలర్లు అందుబాటులో ఉంచాలి. ఇది ఇంకా తక్షణావసరమే' వరల్డ్ ఆస్థమా డే ఇస్తున్న నినాదమిది. అవును ఆస్థమా ఉద్ధృతమైనప్పుడే కాదు, దాన్ని అదుపులో ఉంచటానికీ ఇన్‌హేలర్ మందులు వాడుకోవటం చాలా ముఖ్యం. అయినా కూడా మనదగ్గర ఇన్‌హేలర్ల మీద బోలెడన్ని భయాలు, సందేహాలు, అపోహలు నెలకొని ఉండటం పెద్ద అడ్డంకిగా నిలుస్తోంది. గోటితో పోయే దాన్ని పెద్ద సమస్యగా పరిణమించేలా చేస్తోంది.

ఉబ్బసం (ఆస్థమా) దీర్ఘకాల సమస్య. దుమ్ము, ధూళి, పుప్పొడి వంటి అలర్జీ కారకాలకు గాలి గొట్టాలు అతిగా స్పందించటం దీనికి మూలం. దీంతో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తలెత్తి గాలిగొట్టాల గోడలు ఉబ్బి, లోపలి మార్గం సన్నబడుతుంది. మరోవైపు జిగురుద్రవం ఉత్పత్తి ఎక్కువై, లోపలే చిక్కుకుంటుంది. ఫలితంగా శ్వాస కష్టమైపోతుంది. దగ్గు, ఆయాసం, పిల్లికూతల వంటి లక్షణాలు మొదలవుతాయి. కొందరిలో ఇవి కొద్దిసేపే ఉండొచ్చు. ఒకట్రెండు లక్షణాలే ఉండొచ్చు. కొందరికి ప్రత్యేకించి కొన్ని సమయాల్లోనే తలెత్తొచ్చు. ఎప్పుడెలా మొదలైనా గానీ తీవ్ర అసౌకర్యం కలిగిస్తాయి. అయితే ఇప్పుడు ఆస్థమాకు భయపడాల్సిన పనిలేదు. దీని నియంత్రణకు మంచి చికిత్సలున్నాయి. ముఖ్యంగా నోటి ద్వారా పీల్చుకునే ఇన్‌హేలర్ మందులు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో రెండు రకాలుంటాయి. 1. బ్రాంకోడైలేటర్ (రిలీవర్). ఇది ఉన్నట్టుండి ఆస్థమా ఉద్ధృతం కాకుండా చూస్తుంది. లక్షణాలు సత్వరం ఉపశమించటానికి తోడ్పడుతుంది. 2. కార్టికోస్టెరాయిడ్ (కంట్రోలర్). ఇది వాపు ప్రక్రియను అదుపులో పెడుతూ ఆస్థమాను దీర్ఘకాలం నియంత్రణలో ఉంచుతుంది. ఈ మందులు నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లి, సమస్య ఉన్న చోటే పనిచేస్తాయి. అందువల్ల తక్కువ మోతాదు మందుతోనే ఎక్కువ ప్రయోజనం లభిస్తుంది. వీటిని వాడుకోవటం ద్వారా రోజువారీ పనులు హాయిగా, ఆనందంగా చేసుకోవచ్చు. అందువల్ల ఇన్‌హేలర్ల మీద అవగాహన పెంచుకొని.. అపోహలు, భయాలను తొలగించుకోవటం చాలా ముఖ్యం.

ఇన్‌హేలర్లు చివరి, తీవ్ర దశలోనే వాడతారనేది కొందరి అపోహ. ఇది నిజం కాదు. జబ్బు నిర్ధారణ అయినప్పటి నుంచే వీటి వాడకం మొదలెట్టాలి. ఆస్థమా ముదరక ముందే వీటిని వాడటం ఆరంభిస్తే ముమ్ముందు ఊపిరితిత్తులు దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు. అదే పనిగా వాడితే ఇన్‌హేలర్లు అలవాటవుతాయనేది మరొక అపోహ. ఇవి మత్తు పదార్థాలు కావు. మందులను ఊపిరితిత్తుల్లోకి నేరుగా చేరవేసే సాధనాలు మాత్రమే. ఆస్థమా అనేది అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్య. దీని నియంత్రణ కోసం మందు వాడటమంటే అది అలవడటం కాదు. ఆరోగ్యాన్ని కాపాడుకోవటం.

- ఇన్‌హేలర్లతో దుష్ప్రభావాలు ఎక్కువనేది మరికొందరి భయం. నిజానికి మాత్రల కన్నా ఇన్‌హేలర్లే సురక్షితం. మనం వేసుకునే మాత్రలోని మందు రక్తంలో కలిసి శరీరమంతా చేరుతుంది. కానీ ఇన్‌హేలర్ ద్వారా పీల్చుకునే మందు నేరుగా ఊపిరితిత్తుల్లోకే వెళ్తుంది. మాత్రలతో పోలిస్తే వీటిల్లో మందు మోతాదు చాలా తక్కువ. ఇన్‌హేలర్ రూపంలో 200 మైక్రోగ్రాముల మోతాదులోనే మందు తీసుకుంటారు. ఇది ఊపిరితిత్తుల్లోకి వెళ్లి, అక్కడే పనిచేస్తుంది. అక్కడి నుంచే శ్వాస ద్వారా బయటకు వస్తుంది. రక్తంలో కలవదు. కాబట్టి సురక్షితం. ఎలాంటి అనర్థాలూ ఉండవు.
- ఎక్కువ ఖర్చవుతుందనేది ఇంకొందరి అభిప్రాయం. ఆస్థమా నియంత్రణలో లేకపోవటం వల్ల ఒకసారి ఆసుపత్రిలో చేరి, చికిత్స తీసుకోవటానికయ్యే ఖర్చుతో పది సంవత్సరాలకు సరిపడా ఇన్‌హేలర్ మందులు కొనుక్కోవచ్చు. వీటికయ్యే ఖర్చును ఆరోగ్యం కోసమేనని భావించాలి.
- స్టెరాయిడ్ మందులతో పిల్లల్లో ఎదుగుదల తగ్గుతుందని కొందరు భయపడుతుంటారు. ఇది తగదు. డాక్టర్లు సూచించిన మోతాదుల్లో వాడితే ఎదుగుదలకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నిజానికి ఆస్థమా నియంత్రణలో లేకపోతేనే పిల్లలు తరచూ అనారోగ్యానికి గురై ఎదుగుదల కుంటుపడుతుందని గుర్తించాలి.
- పిల్లల్లో ఆస్థమా పెద్దయ్యాక అదే తగ్గుతుందని, ఇన్‌హేలర్లు దండగని కొందరు భావిస్తుంటారు. ఇది పెద్ద అపోహ. పరిసరాల్లో అలర్జీ కారకాలు, వీటికి ఎంతవరకు గురవుతున్నామనే దాన్ని బట్టి ఆస్థమా దాడి చేయటం ఆధారపడి ఉంటుంది. కొందరు పిల్లల్లో లక్షణాలు క్రమంగా తగ్గుముఖం పట్టినా నయమైనట్టు కాదు. వయసుతో పాటు ఊపిరితిత్తులు పెరగటం వల్ల జబ్బు తీవ్రత తగ్గుతుండొచ్చు గానీ పూర్తిగా పోయిందనుకోవటం తగదు.
- ఇన్‌హేలర్లలో ఉండే స్టెరాయిడ్లు ప్రమాదకరమన్నది మరికొందరి భయం. వీటిల్లో వాడేవి కార్టికోస్టెరాయిడ్లు. అంటే ఇవి మన శరీరంలో సహజంగా ఉత్పత్తయ్యే హార్మోన్ల వంటివన్నమాట. క్రీడాకారులు వాడే అనబాలిక్ స్టెరాయిడ్లకూ వీటికీ అసలు సంబంధమే లేదు. ఊపిరితిత్తుల్లో వాపును తగ్గించటానికివి అత్యంత సురక్షితమైనవి.
- ఇన్‌హేలర్ల కన్నా నెబ్యులైజర్లు మెరుగైనవని కొందరు భావిస్తుంటారు. కానీ ఇన్‌హేలర్లను సరైన పద్ధతిలో వాడితే నెబ్యులైజర్‌తో సమానంగా పనిచేస్తుంది. ఇన్‌హేలర్ వాడకం తేలిక. దీన్ని వెంట ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. శ్వాస తీసుకోవటం చాలా కష్టంగా ఉండి, ఇన్‌హేలర్‌ను వాడలేని స్థితిలో ఉంటేనే డాక్టర్లు నెబ్యులైజర్‌ను సూచిస్తారు.
- ఆస్థమా గలవారు వ్యాయామం చేయకూడదనేది మరో అపోహ. నిజానికి ఆస్థమా అదుపులో ఉంటే ఆటల పోటీల్లోనూ పాల్గొనొచ్చు. ఎంతోమంది క్రీడాకారులు ఆస్థమా ఉండి కూడా ఇన్‌హేలర్లు వాడుతూ ఒలింపిక్ ఛాంపియన్లుగా అవతరించారు. వ్యాయామంతో ఊపిరితిత్తుల సామర్థ్యం ఇనుమడిస్తుంది. ఒకవేళ ఎవరికైనా వ్యాయామం చేయటం మూలంగా ఆస్థమా వస్తున్నట్టయితే ముందు ఇన్‌హేలర్ వాడుకొని, వ్యాయామం మొదలెట్టాలి.

# ముల్లంగి ఆకుతో పచ్చడి



మనలో చాలామంది ముల్లంగి దుంపలు కొన్నప్పుడు.. వాటి ఆకులను అక్కడే పడేస్తారు. నిజానికి ముల్లంగి ఆకుతో పచ్చడి చేస్తే వహ్వా అనిపిస్తుంది..

**ఈ పచ్చడి కోసం..**

ముల్లంగి ఆకుల తరుగు రెండు కప్పులు, ఉల్లిపాయ ఒకటి,
పచ్చిమిర్చి మూడు,
వెల్లుల్లి రెబ్బలు నాలుగు,
నువ్వులు రెండు టేబుల్ స్పూన్లు,
శనగ, మినపప్పులు స్పూన్ చొప్పున,
చింతపండు నిమ్మకాయంత,
ఉప్పు రుచికి తగినంత,
నూనె మూడు స్పూన్లు

**తాలింపు:**

ఆవాలు,
శనగ, మినపప్పులు, జీలకర్ర అర స్పూన్ చొప్పున,
ఎండు మిర్చి ఒకటి,
కరివేపాకు రెండు రెబ్బలు,
ఇంగువ పావు స్పూన్

**తయారు విధానం:**

ముల్లంగి ఆకులను బాగా కడిగి సన్నగా తరగాలి. కడాయిలో నువ్వులు, శనగ, మినప్పప్పులను వేయించి గిన్నెలోకి తీయాలి. అదే కడాయిలో సగం నూనె వేసి ముల్లంగి ఆకును వేయించాలి. అది కొంత వేగాక.. ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు జోడించి మెత్తగా అయ్యేవరకు వేయించాలి. అందులో కడిగిన చింతపండు జతచేసి స్టవ్ ఆఫ్ చేయాలి. చల్లారిన తర్వాత ఉప్పు, నువ్వులు, శనగ, మినపప్పులు, 2 వెల్లుల్లి రెబ్బలు జోడించి గ్రైండ్ చేయాలి. ఇప్పుడు చిన్న ప్యాన్‌లో మిగిలిన నూనె వేడిచేసి.. ఆవాలు, శనగ, మినప్పప్పులు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ ఒక్కొక్కటిగా వేయాలి. చక్కగా వేగి మంచి వాసన వస్తుండగా సెగ తీసేసి.. ఈ తాలింపును పచ్చడిలో కలపాలి. ఇదెంతో ఆరోగ్యకరం. వేడి అన్నంలో కాస్త నెయ్యి జోడించి తింటే సూపర్‌గా ఉంటుందీ పచ్చడి. ఇడ్లీ, దోశల్లోకి కూడా బాగుంటుంది.



# ఆరోగ్యానికో వాచ్



యాపిల్ వాచ్ కేవలం అడుగులు లెక్కించటానికి, గంటకోసారి కుర్చీలోంచి లేచేలా సూచించటానికి మాత్రమే కాదు. సరిగ్గా వాడుకుంటే ఆరోగ్య చిత్రాన్ని సమగ్రంగా కళ్లకు కడుతుంది. వాచ్‌లోని ఫీచర్ల గొప్పతనం అలాంటిది. వీటిల్లో కొన్నింటి గురించి తెలుసుకుందాం.

నిద్ర తీరుతెన్నులు: చాలామంది బాగానే నిద్రిస్తున్నామని అనుకుంటుంటారు. కానీ డేటాను చూస్తే తెలుస్తుంది అదెంత నిజమో. యాపిల్ వాచ్‌ను చేతికి ధరించి పడుకుంటే దీనిలోని స్లీప్ యాప్ రంగంలోకి దిగుతుంది. ఎంతసేపు నిద్రిస్తున్నారు? ఎంత గాఢంగా నిద్రిస్తున్నారు? అనే వాటిని పసిగట్టి డేటా రూపంలో అందిస్తుంది. స్లీప్ షెడ్యూల్, లక్ష్యాన్ని సెట్ చేసుకుంటే ఇటీవలి కాలంలో నిద్ర తీరుతెన్నులను తేలికగా సమీక్షించుకోవచ్చు. నిద్ర తీరుతెన్నులనూ ఇది తెలియజేస్తుంది. ఆలస్యంగా పడుకోవటం, మానసిక ఒత్తిడి వంటివి నిద్ర డేటాలో కనిపిస్తాయి. యాపిల్ వాచ్ బేస్‌లైన్‌ను అనుసరిస్తుంది. అందువల్ల ఊహించి చెప్పటం కన్నా మార్పులను స్పష్టంగా చూపిస్తుంది.

గుండె మీద కన్ను: యాపిల్ వాచ్‌లో యూజర్లను బాగా ఆకట్టుకునేవి గుండె ఆరోగ్యాన్ని పసిగట్టే ఫీచర్లు. గుండె వేగం అసాధారణంగా పెరిగినా, తగ్గినా నోటిఫికేషన్స్ పంపిస్తుంది. ఇవి గుండె లయ తప్పటానికి (ఏట్రియల్ ఫిబ్రిలేషన్) సంకేతాలు కావొచ్చు. ఒకవేళ అప్పటికే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ గలవారికైతే ఎప్పుడెప్పుడు గుండె లయ తప్పుతుందో కచ్చితంగా చూపిస్తుంది. మీ గుండె పని చేస్తున్న తీరును గమనిస్తూ అదేపనిగా ఏవైనా తేడాలు కనిపిస్తుంటే వెంటనే అప్రమత్తం చేస్తుంది. గుండె సామర్థ్యం తగ్గుతున్నట్టయితే ఆ విషయాన్ని చెబుతుంది.

ఆరోగ్య సంకేతాలు: వైటల్స్ యాప్ అత్యంత శక్తిమంతమైంది. వాచ్‌ను ధరించి పడుకుంటే రాత్రంతా నిద్ర, గుండె వేగం, శ్వాస వేగం, మణికట్టు వద్ద ఉష్ణోగ్రతలో వ్యత్యాసాలు, రక్తంలో ఆక్సిజన్ మోతాదుల వం టి వాటిని గమనిస్తూ వస్తుంది. క్రమంగా ఇవి ఎంత మోతాదుల్లో ఉంటున్నాయో కనిపెడుతుంది. వీటిల్లో చాలా మార్పులు వస్తున్నట్టయితే, వాటన్నింటినీ క్రోడీకరించుకొని నోటిఫికేషన్ రూపంలో చెబుతుంది. జబ్బులు, మందులు, ఇతర అంశాలేవైనా దీనికి కారణమవు తున్నాయేమో వివరిస్తుంది. ఇదేమీ జబ్బులను నిర్ధారించదు గానీ 'ఇది మామూలుగా లేదు' అని హెచ్చరిస్తుంది.

గతి తప్పకుండా: ఆరోగ్యమనేది కేవలం శారీరక లెక్కలకు సంబంధించింది కాదు. మన అభిరుచులు, అలవాట్లూ ఇందులో పాలు పంచుకుంటాయి. రోజువారీ పనుల హడావిడిలో తరచూ మరచిపోయే రోజువారీ అలవాట్లనూ యాపిల్ వాచ్ గమనిస్తుంది. ఐఫోన్‌లోని హెల్త్ యాప్‌లో యాడ్ చేసుకున్న మందుల జాబితాను వాచ్ కనిపెడుతుంది. ఎప్పుడెప్పుడు ఏయే మందులు వేసుకోవాలో గుర్తుచేస్తుంది. ఇక మైండ్‌ఫుల్‌నెస్ యాప్‌లోని స్టేట్ ఆఫ్ మైండ్ ఫీచర్ భావోద్వేగాలను ట్రాక్ చేస్తుంటుంది. మూడ్, భావాలు ఎప్పుడెలా మారుతున్నాయో వివరిస్తుంది.

వ్యక్తులకు తగినట్టుగా: యాపిల్ వాచ్ హెల్త్ ఫీచర్లు అందరికీ ఒకేలా ఉండవు. ఉదాహరణకు సైకిల్ ట్రాకింగ్ ఫీచర్‌తో మహిళలు నెలసరి డేటాను చూసుకోవచ్చు. ఎప్పుడు నెలసరి వస్తుందో, గర్భధారణకు అనువైన సమయమేంటో తెలుసుకోవచ్చు. కొన్ని వాచ్ మోడళ్లలో గుండె వేగం, మణికట్టు వద్ద ఉష్ణోగ్రత ద్వారా వీటిని మరింత మెరుగుపరిచారు కూడా. ఫలదీకరణ ఎప్పుడు జరిగే అవకాశముందో కూడా తెలుపగలదు. పరిసరాల్లో చప్పుళ్లు పెరిగితే హెచ్చరించటం, చేతులు కడుక్కోవాలని సూచించటం వంటివీ చేస్తుంది. శ్వాస తీసుకోవటంలో ఆటంకాలు ఎదురవుతుంటే అవి సమస్యలుగా మారకముందే హెచ్చరిస్తుంది.



# “అధికారం దక్కదనే అసహనం... ప్రజలు అసహ్యించుకునేలా కేటీఆర్ వ్యాఖ్యలు”

- **“రైతు పేరుతో రాజకీయ డ్రామా... బీఆర్ఎస్ అసలు రంగు బయటపడింది”**
- **“రైతు సంగ్రామం కాదు... బీఆర్ఎస్ ఆక్రోశ సభ”**
- **“బీజేపీతో కుమ్మక్కు... రాష్ట్రంపై నిందల ఆట”**
- **“రైతులను మోసం చేసినవాళ్లు ఇప్పుడు రైతు మిత్రులా?”**
- **రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు మే 06**: భవిష్యత్తులో కూడా అధికారం దక్కదనే భయంతోనే కేటీఆర్ తీవ్ర నిరాశ, అసహనంలో తెలంగాణ ప్రజానీకం అసహ్యించుకునేలా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని విస్మరించి, నేడు రాజకీయ మైలేజీ కోసం మాటల దాడులకు దిగడం వారి నిస్సహాయతకు నిదర్శనమని మంత్రి విమర్శించారు. వరంగల్‌లో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రైతు సంక్షేమంపై చింత కాదు, పూర్తిగా రాజకీయ నిరాశ, ఆక్రోశానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై, వారిపై ఈగ వాలనివ్వకుండా కాపాడుతూ... అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే ప్రయత్నం బీఆర్ఎస్ అసలు రాజకీయ స్వరూపాన్ని బయటపెడుతోందన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన చోట రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకోవడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ సమావేశం మండిపడ్డారు. వరంగల్‌లో నిర్వహించిన సభను “రైతు సంగ్రామ సదస్సు”గా చెప్పడం పూర్తిగా అసత్యమని, అది అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఆక్రోశ సభ మాత్రమేనని



మంత్రి స్పష్టం చేశారు.
ఆ సమావేశానికి రైతులు కాదు, కేవలం పార్టీ కార్యకర్తలే హాజరయ్యారని తెలిపారు. అధికారం కోల్పోయిన నిరాశలో కేటీఆర్ నోటికొచ్చిన విధంగా మాట్లాడి, తన స్థాయిని తానే దిగజార్చుకున్నారని విమర్శించారు. రైతుల ప్రాణాలతో ఆటలాడిన వారే ఇప్పుడు రైతు మిత్రులమంటూ మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు జరిగిన అన్యాయాలను మంత్రి గుర్తు చేశారు. పంటల బీమా ఎత్తివేసి, వరదలు-వర్షాలతో నష్టపోయిన రైతులకు ఒక్క పైసా పరిహారం ఇవ్వని వారు బీఆర్ఎస్ నాయకులేనన్నారు. ధరణి పేరుతో లక్షలాది మంది రైతులను భూముల విషయంలో ఇబ్బందులకు గురిచేసి దగా చేశారని విమర్శించారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసి అప్పుల బారినుంచి బయటపడే అవకాశం లేకుండా చేసినవారే బీఆర్ఎస్ అని మండిపడ్డారు. అందుకే రైతులే వారిని అధికారానికి దూరం చేశారని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తోందని మంత్రి తెలిపారు. పంట నష్టపరిహారం కింద ఎకరాకు రూ.10వేల చొప్పున సాయం అందిస్తున్నామని, నెలకు సగటున రూ.5,500 కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నెలకు రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని పోలిక చూపించారు. రెండేళ్లలోనే రైతుల కోసం రూ.1 లక్షా 5 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి, రైతు భరోసా, రుణమాఫీ, బీమా వంటి పథకాలతో రైతులకు నిజమైన అండగా నిలిచామని పేర్కొన్నారు. రైతు పేరుతో రాజకీయాలు చేసే రోజులు ముగిశాయని, తెలంగాణ రైతులు నిజాన్ని గుర్తించి తగిన సమాధానం ఇస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. రాహుల్ గాంధీగారు వరంగల్ రైతు డిక్లరేషన్ లో చెప్పిన విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని హామీలను నెరవేర్చింది. అంతేకాకుండా డిక్లరేషన్లో లేనటువంటి వాటిని కూడా అమలు చేస్తున్నాము. రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. దేశానికి అన్నం పెడుతున్న రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని అన్నారు.

## వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరం

**సంగారెడ్డి వెలుతురు మే 06**: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు సంగారెడ్డి లోని తన నివాసంలో ప్రముఖ ఓరల్ & మ్యాక్సిలోఫాసియాల్ నిపుణులు డా. చిత్తలూరి లక్ష్మణ్ రాయ్ రచించిన 'వివా అండ్ క్లినికల్ గైడ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.... వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్వాలిటీ మెడికల్ ఎడ్యుకేషన్ కు చర్యలు చేపట్టామన్నారు.



తెలంగాణ లో చదువుకున్న వైద్య విద్యార్థులకు , జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. అదే వరవడితో తెలంగాణ ప్రభుత్వం వైద్య విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డా. చిత్తలూరి లక్ష్మణ్ రాయ్ గారు రచించిన ఈ పుస్తకం వర్ధమాన డెంటల్ డాక్టర్లకు క్లినికల్ గైడ్ గా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయితను మంత్రి అభినందించారు. ఈ పుస్తక ఆవిష్కరణలో జాతీయ డెంటల్ అసోసియేషన్ సభ్యులు డా. ప్రమోద్ కుమార్, డా. సుధీర్ రామ్ శెట్టి గార్లు పాల్గొన్నారు.

## ఏపీకి కొనసాగుతున్న పెట్టుబడుల ప్రవాహం

**తిరుపతి వెలుతురు మే 06**: తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమలకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ దిగ్గజ సంస్థ క్యారియర్ ఏపీకి రావడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఏపీకి వివిధ దేశాల నుంచి పెట్టుబడులు నిరంతరం వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం వేగంగా అందుబాటులోకి తీసుకువస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం రాష్ట్రంలో ఉందని, అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యం ఏపీలో పుష్కలంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమర్థ నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతున్నాయని పేర్కొన్న లోకేశ్, పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడులు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా మారతాయని ఆయన అన్నారు.



## పారదర్శకంగా బదిలీలు చేపట్టాలి



- **ఉద్యోగుల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత**
- **బదిలీల ప్రక్రియ ఆదర్శంగా నిలిచేలా చేపట్టాలి**
- **అధికారులను ఆదేశించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**హైదరాబాద్ వెలుతురు మే 06**: ఉద్యోగుల సౌలభ్యం, సమానత్వం, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియను ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఉద్యోగుల బదిలీల ప్రక్రియను సంక్షేమ శాఖ పరిధిలో పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా అమలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ అధికారులకు ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో TGSWREIS, TGTWREIS, ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, దివ్యాంగుల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...దూర ప్రాంతాల్లో దీర్ఘకాలం చాలా సేవలందించిన ఉద్యోగులకు వారు కోరుకున్న ప్రాంతాల్లో పోస్టింగులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు, దంపతులు ఒకే చోట పనిచేసే “స్పౌస్ కేసులు” వంటి అంశాలను సానుకూలంగా పరిగణించాలని ఆదేశించారు. దుర్భర పరిస్థితుల్లో విధులు నిర్వహించిన వారికి మానవీయ దృక్పథంతో న్యాయం చేయాలని పేర్కొన్నారు. బదిలీలకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి వాటిని ఉద్యోగులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి దశలో డిజిటల్ పద్ధతులను వినియోగించి మానవ జోక్యం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వేగంగా స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిడి లేదా ఇతర వ్యక్తిగత ప్రభావాలు లేకుండా నిష్పాక్షికంగా ప్రక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు. గురుకుల సంస్థల్లో బోధన నాణ్యత దెబ్బతినకుండా అవసరమైన సిబ్బంది సమతుల్యతను కాపాడాలని చెప్పారు. మహిళా ఉద్యోగులు, దివ్యాంగులు, సీనియర్ ఉద్యోగులకు ప్రత్యేక సౌలభ్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో అమలు చేసిన 370 జీవో కారణంగా ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 190 జీవో జారీ చేసినప్పటికీ అమలులో సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ... GO 190 జీవో అమలు సాధ్యాసాధ్యాలను సమగ్రంగా పరిశీలించి అమలు చేసేలా కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు అన్యాయం జరగకుండా సమతుల్య నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉద్యోగులు సంతృప్తిగా, మనశ్శాంతితో పనిచేసే వాతావరణం కల్పించడం ద్వారా బోధనలో నాణ్యత మరింత మెరుగవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. సంక్షేమ శాఖలో బదిలీల ప్రక్రియను ఆదర్శంగా నిలిచే విధంగా నిర్వహించాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి (FAC) సంతోష్, TGSWREIS కార్యదర్శి (FAC) శారద, TGTWREIS అధికారులు అదనపు కార్యదర్శి ఎన్.రాజేందర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి నట రాజ్. వెంకన్న, లింగారెడ్డి, రాజు బాబు, వేణు గోపాల్, దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ SCDD ఇంచార్జి సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7231/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com